నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 05, ఫిబ్రవరి 2024




## ప్రశాంతంగా సిపీఈసెట్



2 లో..

# కుక్ పోస్టుకు పైరవిలా..?

- అర్హులకు వచ్చేనా..
- అనుభవం సర్టిఫికెట్లు ఫేకా...?






అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - బడుగు బలహీన వర్గాలు, అణగారిన వర్గాల పిల్లలను ఒకే చోట చేర్చి వారి మధ్య సమానత్వ భావనను పెంపొందించడం, ప్రాథమిక విద్య నుండి 12వ తరగతి వరకు అన్ని స్థాయిల పాఠశాల విద్యలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే కస్తూరిబా గాంధీ పాఠశాల ముఖ్య ఉద్దేశం, పాఠశాలలో విద్య, క్రీడలు, ఆత్మరక్షణ శిక్షణ తోపాటు పోషక విలువలు కలిగిన ఆహారం అందించడమే ముఖ్య ఉద్దేశం.

2 లో..

## ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



8 లో..

## ఈ నెల 7 న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పై అవగాహన సదస్సు

- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



8 లో..

## గ్రామీణ వైద్య సేవలు
# అభినందనీయం

- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా

2 లో..



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - అత్యవసర పరిస్థితిలో మారుమూల పల్లెల్లో వైద్య సేవలందిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు.

# కేటీపీఎస్ లో కూల్చివేతలు



2 లో..

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ )- ఆరు దశాబ్దాల పాటు విద్యుత్ వెలుగులు ప్రసరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలో గల కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) పాత ప్లాం ట్ లో కూల్చివేతల పరంపర కొనసా గుతోంది. 720 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన కర్మాగా రంలోని ఎనిమిది యూనిట్లను కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశం మేరకు తెలంగాణ జెన్కో యాజమాన్యం మూడేళ్ల క్రితం మూసివేసింది.

# కుక్ పోస్టుకు పైరవిలా..?




అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో హెడ్ కుక్ పోస్టుకు మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేశారు. అర్హులను ఎంపిక చేసేందుకు తహశీల్దార్, ఎంపీడీవోను సెలక్షన్ కమిటీగా నియమించారు. ఈ సందర్భంగా ఆ ఒక పోస్టుకు 16 మంది దరఖాస్తు చేసుకోగా 9మంది వంటలో అనుభవం కలిగిన సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకున్నారు. ఈ తొమ్మిది మందికి వంట ప్రావీణ్యత పై డెమో నిర్వహించారు. డెమో నిర్వహించి వారం రోజులు గడుస్తున్న అభ్యర్థిని ఎంపిక చేయకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. హెడ్ కుక్ పోస్ట్ కోసం కొంతమంది రాజకీయ నాయకులతో రికమండేషన్, పైర్వీలు చేస్తున్నట్లు మండలంలో ప్రచారం జరుగుతుంది. అభ్యర్థులు 9 మంది తెచ్చుకున్న అనుభవ సర్టిఫికెట్లో కొన్ని'ఫేక్' ఉన్నాయని, ఆ సర్టిఫికెట్లను అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే అర్హులైన అభ్యర్థిని ఎంపిక చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ ను వివరణ కోరెందుకు చరవాణిలో సంప్రదించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు..

## ప్రశాంతంగా సిఓఈసెట్



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో ఇంటర్ పదమ సంవత్సరం ప్రవేశానికి ఆదివారం జరిగిన సి ఓ ఈ సెట్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో అన్నపురెడ్డిపల్లి ,పాల్వంచ(%ఎ%), దమ్మపేట, పాల్వంచ గర్ల్స్, ములకలపల్లి, మణుగూరు, భద్రాచలం గర్ల్స్, ఇల్లందు కళాశాలలో సెంటర్లు నిర్వహించారు. 2611 మంది విద్యార్థులకు 2509 విద్యార్థులు హాజరయ్యారు. 102 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. ఆర్ సి ఓ ప్రత్యూష, డి సి ఓ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, ఎస్సై బి రాము పరీక్షలను పర్యవేక్షించారు.

## కేటీపీఎస్ లో కూల్చివేతలు



మూసివేసిన కర్మాగారాన్ని ముంబైకి చెందిన ఓ సంస్థ 750 కోట్లతో టెండరు దక్కించుకొని కూల్చివేతలు ప్రా రంభించింది. గత సంవత్సర కాలం గా కొనసాగుతున్న కూల్చివేతల్లో భాగంగా కర్మాగారంలో మూల స్తం భాలుగా గుర్తింపు పొందిన ఏ,బి ,సి స్టేషన్ల చిమ్నీలను కూల్చివేస్తున్నా రు. 60 మీటర్ల ఎత్తులో పాల్వంచ కు ఆకర్షణీయంగా ఉన్న ఈ చిమ్నీ లు కూల్చివేతల విషయం తెలు సుకున్న ప్రజలు సుధూర ప్రాంతాల నుంచి కూల్చివేతలను తిలకిస్తు న్నారు. కర్మాగారంలో ఇంకా కొన్ని చిమ్నీలను కూల్చివేయాల్సి ఉంది. ఎంతో వ్యయంతో నిర్మించిన కూలిం గ్ టవర్లను కూడా త్వరలోనే కూల్చి వేసేందుకు యాజమాన్యం, గుత్త సంస్థ ప్రణాళిక సిద్ధం చేసింది. వే లాదిమంది విద్యుత్ ఉద్యోగులకు నిలయమైన ఈ కర్మాగార కూ ల్చివేతలను పరిశీలిస్తున్న మాజీ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నా రు. కూల్చి వేస్తున్న కేటీపీఎస్ పాత ప్లాంట్ ప్రాంగణంలో మరో కర్మాగా రాన్ని నిర్మించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రామీణ వైద్యు సేవలు అభినందనీయం

ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ఏరియాల ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన స్మర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా స్థాయి మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ వైద్యం అందుబాటులోలేని మారుమూల ఏజెన్సీ పల్లెల్లో ఉంటూ ఎన్నో కష్టాలు పడుతూ అక్కడి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారని, ఎంతో మంది ప్రాణాలు కాపాడిన చరిత్ర గ్రామీణ వైద్యులు ఉందన్నారు. సుదూర ప్రాంతాల వెల్లి వైద్యం చేయించుకోలేని పేదలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. కొన్ని సందర్భాలలో దాడులకు గురిఅవుతున్నప్పటికి నమ్ముకున్న వృత్తిపైనే ఆధారపడి జీవనా సాగిస్తున్నారని, ఇలాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ వైద్యులు సమిష్టిగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వీరిని గుర్తించి అధికారికంగా వైద్యం అందించే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



## బిఎంఎస్‌లోకి ముఖ్య నాయకుల చేరికలు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం బిఎంఎస్ భవన్ నందు జి.వి.కృష్ణరెడ్డి కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన చేరికల కార్యక్రమంలో ఎబికేఎంఎస్ కార్యదర్శి, జేబిసిసిఐ, సిపిఆర్ఎంఎస్-ఎన్‌బియు బోర్డ్ సభ్యులు పి.మాధవనాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి టీఎస్.పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ కార్మిక సంఘాలలో ఉన్నత పదవులలో పనిచేసిన సిహెచ్.అశోక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ కట్ట ఈశ్వరాచారి, సీనియర్ మైనింగ్ సర్దార్‌కు మాధవన్‌నాయక్, పవన్‌కుమార్‌లు ఎస్‌సిఎంకెఎష్-బిఎంఎస్ కండవ కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం అశోక్, ఈశ్వరచారి మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఎస్‌సిఎంకెఎస్-బిఎంఎస్ చేస్తున్న పోరాటాలు, కార్మిక హక్కులను కాపాడుటకు బిఎంఎస్ చేస్తున్న కృషి పట్ల వారు ఆకర్షితులై, బిఎమ్ఎస్ ద్వారానే కార్మికులకు న్యాయం జరుగుతుందని అదేవిధంగా మున్ముందు బిఎమ్ఎస్ నిస్వార్థంగా కార్మికులకు రావలసిన హక్కుల గురించి చేసే పోరాటాలలో మేము సహితం పాలుపంచుకోవాలని ఎస్‌సిఎంకెఎస్-బిఎంఎస్ యూనియన్ లో చేరుతున్నట్టు ప్రకటించారు. అదేవిధంగా బిఎమ్ఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జ్ కె.లక్ష్మారెడ్డి వలనే 11వ వేజ్ బోర్డులో 19% మినిమం గ్యారంటీడ్ బెనిఫిట్ సాధించిందని అదేవిధంగా వారి సూచనల మేరకు బిఎంఎస్ ను శ్రీరాంపూర్ ఏరియాలో బలోపేతం చేయడానికి మా వంతు కృషి చేస్తామని, వచ్చే కార్మిక సంఘ ఎన్నికలలో ఎస్‌సిఎంకెఎస్-బిఎంఎస్ గెలుపు దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా కోశాధికారి కే.మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కబడ్డీ పోటీలో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**- అభినందించిన డిఎస్పి రమణమూర్తి.**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - అభ్యుదయ యూత్ క్లబ్ అనుబంధ సంస్థ ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో గత నెల మహారాష్ట్ర నాగపూర్ మహానగరములో జాతీయస్థాయి జూనియర్ అండర్ 16 కబడ్డీ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఇల్లందు డిఎస్పి రమణమూర్తి, సిఐ కరుణాకర్ లు అభినందించినారు. ఈ పోటీల్లో కారేపల్లి మండలంలోని శాంతినగర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల 8వ తరగతిలో విద్యా అభ్యసించుచున్న జాటోతు జగన్, కామేపల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ గోవింద్రాల బంజర పాఠశాల 8వ తరగతి విద్యార్థి మాలోత్ మోహన్‌లు పాల్గొని ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకల్ అభియాన్ జిల్లా అధ్యక్షులు గాయత్రి, పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్, ఉపాధ్యక్షులు అప్పలరాజు, ప్రధానోపాధ్యాయులు నామానాయక్, సంభాగ్ అభియాన్ ప్రముఖ్ వెంకన్న, ఆంచల్ అభియాన్ ప్రముఖ్ శివశంకర్, కార్యాలయ ప్రముఖ్ రాజు, విద్యార్థుల తండ్రులు రాందాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి

**- వికాస సదస్సులో సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్**




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రతి ఒకరు సమాజ శ్రేయస్సుకు మహాత్మ పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ల దార్శనికత్వ వెలుగులో, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఎస్సీబీ నగర్‌లోని న్యూ మోడరన్ ఇక్రా పాఠశాలలో, ఎంఏ బాసిత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన వ్యక్తిత్వ వికాస సదస్సులో సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, బహుజన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ యస్.వెంకటేశ్వర్లు, డిజిఎం చంద్రమౌళిలు పాల్గొని మాట్లాడారు. పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ల మార్గనిర్దేశంలో, సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి పరుచుకోవాలని తెలిపారు. క్రమశిక్షణ, వ్యక్తిగత ప్రవర్తన, విద్యాభ్యాసం, రాజ్యాంగం, కులవివక్షతలపై, పూర్తి అవగాహణతో ఉండి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. తొలుత పాఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జినుగు బాలశౌరి, బుద్ధిస్ట్ సొసైటీ ఇండియా భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు కమలారని, బామ్ సేఫ్ జిల్లా కేడర్ సుగుణరావు, నబిసాహెబ్, బికులాల్, శంకర్, రాజశేఖర్ సురేష్, లక్ష్మి, శివ, పిచ్చయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

- సీఎంను విమర్శించే స్థాయి అగ్గిపెట్టె రాజుకు లేదు.
- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. 2009లో లీటర్ పెట్రోల్ తీసుకుని ఒక రూపాయి పెట్టి అగ్గిపెట్టె తీసుకోలేని ఉద్యమ నాయకుడు హరీష్ రావుని ఎద్దేవ చేశారు. తెలంగాణ కోసం అసలైన ఆత్మ బలిదానం చేసిన, తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన అమరుడు శ్రీకాంత చారి అని మరొకసారి గుర్తు చేశారు. డ్రామాలు అంటేనే కెసిఆర్ కుటుంబమని, సినీ నటుల కంటే గొప్ప నటులు కెసిఆర్, హరీష్ రావు అని అన్నారు. అలాగే మా నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఓటమిని తట్టుకోలేకపోతున్నారని, అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో దొంగ పాలన చేసినందుకు ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన నడుస్తుందని, రేవంత్ రెడ్డిని ప్రజలు మెచ్చుకుంటున్నారని, దీనిని జీర్ణించుకోలేకనే బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి ఆరు గ్యారెంటీలలో 10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను అమలు చేశామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని పేర్కొన్నారు. అలాగే వచ్చే లోక్ సభ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బట్టుపల్లి సర్పంచ్ నియోజకవర్గ నాయకులు తోలెం నాగేశ్వరరావు, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మిట్టపల్లి నితిన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్నమ్మ, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, మండల కార్యదర్శి షేక్ రఫీ, మండల నాయకులు దంచనాల రాజేంద్రప్రసాద్, నరసింహారావు, లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల యుగేందర్ జన్మదిన వేడుకలు



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ పుట్టినరోజు వేడుకలను ఉప్పతల ఏడుకొండలు అధ్యక్షతన ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని 10 కేజీల భారీ కేకును కట్ చేసి యుగంధర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప్పతల ఏడుకొండలు మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల్లో మచ్చలేని నాయకుడిగా పేరుపొందిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. తండ్రి బాటలోనే తనయుడు కూడా ప్రజాసేవలో పాల్గొంటూ ప్రజలకు చేస్తున్న సేవలు అమోఘమన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరు దయాకర్, జిల్లా యువజన నాయకులు సంక శంకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అంతటి రామకృష్ణ, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, కడియాల పుల్లయ్య, నిమ్మగడ్డ శ్రీనివాస్, చిన్నబ్బాయి, రామారావు, కాశీ, బన్నె నాగరాజు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్చార్జ్ ధనసరి సూర్య



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – పినపాక మండల మూల మల్లారం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షుడు చందా వరప్రసాద్ మేనకోడలు రిత్విక పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై చిన్నారి ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ, మహబూబాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ ధనసరి సూర్య. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, గ్రామ నాయకులు, తదితరులు హాజరయ్యారు.

## నేటి నుండి గావ్ ఛలో అభియాన్

- బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ.రంగాకిరణ్



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ.రంగాకిరణ్ తెలిపారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుండి 8 వరకు గావ్ ఛలో అభియాన్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధ్యక్షుడు నుండి పోలింగ్ బూత్ అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ గ్రామాల్లో, బస్తీల్లో 24 గంటల పాటు ఉంటారని, ఆ గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించడం, స్వాతంత్ర సమరయోధులను కలుసుకోవడం, సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని ప్రత్యక్షంగా కలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం, భవ్య రామ్‌మందిర నిర్మాణం చేపట్టడం, ఆర్టికల్ 370 వంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు, అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని మూడోసారి ఆశీర్వదించాలని ప్రజల్ని కోరడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ బూత్‌లో 51 శాతం ఓట్లను సాధించే విధంగా ప్రతి పోలింగ్ బూత్‌ను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోర్డినేటర్ చిలుకూరి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ కుమార్, సుజాత నగర్ మండల అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్, అలువాల సందీప్, బొమ్మినేని క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రాజకీయజోక్యాన్ని ప్రోత్సహిస్తుంది యాజమాన్యమే

- ప్రభుత్వ పెద్దలతో నియామకాల పత్రాలు అందించాలనే ప్రయత్నం మానుకోవాలి
- వర్కర్స్ యూనియన్ నేత వట్టికొండ మల్లికార్జున్ రావు



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – గత ప్రభుత్వ హయాంలో రాజకీయజోక్యాన్ని అరికట్టకుండా ప్రోత్సహించిన యాజమాన్యం ప్రస్తుత ప్రభుత్వానికి కూడా ఊడిగం చేసి మెప్పు పొందే ప్రయత్నాలు ప్రారంభించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్రావు ఆరోపించారు. చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఏరియా బ్రాంచి కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్లో ఉన్న వారసత్వ ఉద్యోగాలతోపాటు ఒక్క రోజు విధులు నిర్వహించి నిలిపివేయబడిన జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ గ్రేడ్–2 అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించిందని, వారసత్వ ఉద్యోగాలు, క్లరికల్ ఉద్యోగాల సమస్యపై పలుమార్లు ఆందోళనలు నిర్వహించడంతోపాటు యాజమాన్యంతో చర్చలు జరిపి ఒప్పందంచామన్నారు. ఈ ఒప్పందం మేరకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల సమక్షంలో 600మందికిపైగా వారసులు, క్లర్కులకు ఉద్యోగాల నియామక ప్రతాలు అందించాల్సిన యాజమాన్యం అందుకు భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఈ నియామక పత్రాలు ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా అందించేందుకు నిర్ణయం తీసుకోవడం సరైందికాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మితిమీరిన రాజకీయ జోక్యం, దోపిడి వల్ల సింగరేణి సంస్థ దివాలా స్థాయికి చేరిందని, అదే తప్పిదం ప్రస్తుతం జరుగుతోందని, దీన్ని కార్మికవర్గం కండించాలని కోరారు. ప్రభుత్వ పెద్దలతో నియామకపత్రాలు అందించాలనే ఆలోచనను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక శాఖ తక్షణమే గుర్తింపు, ప్రాతినిధ్య ధృవీకరణ పత్రాలు యూనియన్లకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జి.వీరస్వామి, జె. గట్టయ్య, కె.రాములు, మురాద్, హుమాయున్, సందెబోయిన శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ బోడ పద్మ, నాయకులు ఇనుగంటి ప్రసాద్, భీమిరెడ్డి వెంకటరెడ్డి, వేముల కోటేశ్వరరావు, ఇనపనూరి జమలయ్య, లాకావత్ రాజు, వనమా శ్రీనివాసరావు, జోగుల సత్యం, షేక్ అజిత్, కృష్ణయ్య, భూక్యా రాంబాబు, యువజన నాయకుడు భూక్యా చెన్నయ్య, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

- ఎంపీడీవో నాగేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి ఆర్‌సి హెచ్.నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లకు వీడ్కోలు సభ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే మండల అధికారులు సకాలంలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సంకల్ప బలంతో విజయం తన సొంతం



గుండాల, సూర్య ( మేజర్ న్యూస్)- కృషి పట్టుదల సంకల్పబలంతో తన అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని పలువురికి ఆదర్శంగా నిలిచింది ఓ వనిత. మారుమూల గుండాల మండలం ఏజెన్సీ ప్రాంతానికి చెందిన బొబ్బిలి సాయి ప్రియ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ద్వారా విడుదల చేసిన స్టాఫ్ నర్స్ కొలువును సొంతం చేసుకుంది. కొలువుకు కుటుంబ బరువు బాధ్యతలు అడ్డు కాదని పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించింది. చిన్నతనం నుండే చదువులో చురుకుగా ఉండి తాను అనుకున్న గవర్నమెంట్ కొలువును సాధించాలనే తపనతో వివాహం అడ్డు కాదని ఒక బిడ్డకు తల్లి అయి పాప ఆలనా పాలనా చూసుకుంటూ తన అనుకున్న లక్ష్యాన్ని చేదించినందుకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పలువురు ఆమెను అభినందించారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని కళాశాలలో ప్రభుత్వ ఉద్యోగంలో చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆమెను కుటుంబ సభ్యులు గ్రామ ప్రముఖులు పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ సాయి ప్రియను ఆదర్శంగా తీసుకొని నేటి యువత అనుకున్న లక్ష్యాల వైపు పయనించి ఉన్నత శిఖరాలను అధిరోహించి మండలానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు.

## సారపాక లో పర్యటించిన ఎమ్మెల్యే పాయం



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని సారపాకలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం విస్తృతంగా పర్యటించారు. సారపాకలోని భాస్కర్ నగర్, మసీద్ రోడ్డు తదితర కాలనీల్లో ఆయన పర్యటించారు. పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు పలు సమస్యలు విన్నవించారు. భాస్కర్ నగర్లో డబులెబెడ్రూం ఇళ్ల వద్ద ప్రజలు వీధిలైట్లు, సైడ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, మంచినీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అక్కడే ఉన్న ఈవోను పిలిచి సమస్య పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా గాంధీనగర్ చెందిన దయాలసిన్ పేషెంట్ కొప్పుల నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయం అందించారు. తొలుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సుందరయ్యనగర్లోని సాయిబాబా ఆలయానికి వెళ్లి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను కలిసిన అఖిలపక్షం నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో కంది మహేష్, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, యూత్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మహిమూదాఖాన్, మోహన్ రెడ్డి అఖిలపక్షం నాయకులు తాళ్లూరి జగదీశ్వరరావు, బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ ప్రసాద్, కనకమేడల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కే యం), కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి, ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి ఎండి. రాసుద్దిన్, ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి ఎస్కె.యాకుబ్ షా వలి,సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ, ఐఎన్ టియుసి జిల్లా నాయకులు బి. వెంకటనారాయణ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పరుచూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందులో ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు బి.రామ్ సింగ్, ఐఎఫ్ టియు జిల్లా నాయకులుఎన్.శేషయ్య, సిఐటియు నాయకులుకే. శంకరయ్య, ఎస్. రామచందర్, టిఆర్ఎస్ నాయకులు ఎస్కె అబ్దుల్ నబి పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే బహుమతుల ప్రధానం

బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) - మండల పరిధిలోని మోరంపల్లిబంజర్లో ఇటీవల నిర్వహించిన బంజర్ ప్రీమియం లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం బహుమతులు ప్రధానం చేశారు. విన్నర్, రన్నర్ జట్లకు షీల్డ్తో పాటు ప్రైజ్మనీ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధేహధారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మోరంపల్లిబంజర్ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, బాదం రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఐఎన్టియుసి వైస్ప్రెసిడెంట్ రజాక్కు ఘన సన్మానం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) - సింగరేణి కంపనీ సహాయ సహకారాలతో ఎంతో ప్రతిష్టత్మకంగా శవిశాలమైన ప్రదేశంలో రూపుదిద్దుకున్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్టేడియంలో వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు కృషి చేసిన ఎండీ రజాక్కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ స్టేడియం ఏర్పాటులో సి అండ్ ఎండి బలరాం, అందరు డైరెక్టర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్లు రమణమూర్తి, నర్సింహారావు, జక్కం రమేష్, షాలేం రాజు, పీవీకే 5 గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ హోదాలో అరకొర సౌకర్యాలతో వున్న గ్రౌండ్ను అభివృద్ధి చేయాలని వినతిపత్రాలు ఇచ్చిన వెంటనే వాటిని ఆమోదించి ఈ స్టేడియం ఇంత చక్కగా ఏర్పాటు కావడానికి వారు ఎంతో సహకరించారన్నారు. వారందరికీ కార్మికుల తరపున, క్రీడాకారుల తరపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ స్టేడియంలో సింగరేణిలో ఎక్కడలేని విధంగా ఫ్లైడ్ లైట్స్ ఏర్పాటు, గుంతలుగా వున్న గ్రౌండ్ సదును చేయడం, క్రికెట్ ప్రాక్టీస్ కొరకు నెట్ ఏర్పాటు గ్రౌండ్ ఏరియాను పెద్దది చేయడంలో సహకరించిన సివిల్ డిపార్ట్మెంట్, ఏరియా వర్కుషాప్, ఆర్సిహెచ్పి జీకే ఓసీ అధికారులకు, సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.ఈ స్టేడియంలో సింగరేణి స్థాయి క్రికెట్ పోటీలు, జిల్లా, రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ టోర్నమెంట్స్ జరుతుండడం ఎంతో శాంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్, క్రీడాకారులు గ్రౌండ్లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి రజాక్ దృష్టికి తీసుకువెళ్లారు. స్టేడియం నందు వాకింగ్ ట్రాక్, గ్రాస్తో గ్రీనరి, ఇండోర్ గేమ్స్ ఆడడానికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ కోరారు. తప్పకుండ సింగరేణి ఉన్నత అధికారులకు విన్నవించి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ ను ఐఎన్ టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్గా ఎన్నిక అయినందుకు వారికీ అందరు శుభాకాంక్షలు తెలిపినారు. తనకు పదవి రావడానికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి , సంజీవరెడ్డి, జనకప్రసాద్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోహనరెడ్డి, గోపాల్, గౌతమ్, రాజేశ్వరరావు, చిలక రాజయ్య, అనొక రాజ్, బాబన్న ఆరె నాగభూషణం, చంద్రయ్య, కొప్పుల కుమార్, రమణ, దిల్ దార్ ఖాన్, శ్రీనివాస్, ప్రభాకర్, మల్లయ్య, శశిధర్ వంశీ, సత్యనారాయణ, డాక్టర్ రాము, వెంకటేశ్వర్లు, మల్లయ్య , సూర్యనారాయణ, మనోహర్, వాకర్స్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) - సోమవారం ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 02:30 గంటల వరకు విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేడబడుతుందని కొత్తగూడెం ఏడిఈ హేమచంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీన మండలపరిధిలోని 1.బర్మక్యాంప్ 2.బాబూకాంప్ 3.బర్లీపిట్ 4.సన్యాసిబస్తి 5.మధురబస్తీ గల ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

## పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్.




ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్) - స్థానిక ఇల్లందు ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్ పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 2020 వరకు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు అందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఇంకా రెండు రోజులు సమయం మాత్రమే మిగిలి ఉందని డిగ్రీ మెమో, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి జిరాక్స్ కుదిరితే ఆన్లైన్ ద్వారా లేకుంటే మాన్యువల్ గా కూడా స్థానిక జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ గెస్టెడ్ అధికారులతో తో సిగ్నేచర్ చేయించి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్లో ఇవ్వాలని కోరారు. చాలామంది తెలియక ఆన్లైన్ చేయించి వాళ్ళ ఇంటి వద్ద ఉంచుకుంటున్నారని మి ప్రాంతాల్లో అక్కడ ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్స్ కు మీరు ఆన్లైన్ చేసిన ఫామ్ తో పాటు డిగ్రీ మెమో ఆధార్ ఓటర్ ఐడి జిరాక్స్ సెట్ ఇచ్చినట్లయితే నేరుగా వారు ఎమ్మార్వో ఆఫీస్ లో అందిస్తారని పట్టభద్రుల ఓటు ఎంతో విలువైందని, అందరూ కచ్చితంగా నమోదు చేయించుకొని ఓటింగ్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాయి, నాయకులు వినయ్, జి సాయి ,తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని సుజాత

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని ఎస్సీ కాలనీ గ్రామంలో కోట వెంకటేశ్వర్లు-రాధిక దంపతుల ఏకైక పుత్రిక కోట ఊహశ్రీ కి ఓణీల అలంకరణ వేడుక కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరయ్యారు.ఈ క్రమంలో ఊహశ్రీ ని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎంహెచ్పి రాష్ట్ర యువజన నాయకుడు గొల్లపల్లి నరేష్ కుమార్, గొల్లపల్లి సురేష్ కుమార్, యువజన నాయకులు బలపాక వరప్రసాద్, బైగాని శివ గౌడ్, పాల్గొన్నారు.



# బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతం

**- బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.**
**మేఘ శ్రీ హాస్పటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టి పవన్ కుమార్.**






**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** గత మూడున్నరేళ్లుగా మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న వైద్యసేవలు అభినందనీయమని మేఘ శ్రీ హాస్పటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టి పవన్ కుమార్ కొనియాడారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్స్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశ్ రావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్,కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ.. సిపిఐ నాయకులు అమరజీవి తూము ప్రకాశరావు పేదలకు, బడుగు బలహీన వర్గాలకు కోసం తన ప్రాణాన్ని సైతం అర్పించారన్నారు. ప్రకాశరావు కుటుంబీకులు, మండల కమ్యూనిస్టు పార్టీ ఆయన ఆశయాలను కొనసాగించడం గొప్ప విషయమన్నారు. మంచి సదృశ్యంతో బిపీ, షుగర్, కంటి క్యాంపును రూపొందించి పేద, మధ్య తరగతి వారికి మెరుగైన వైద్యపరీక్షలు, మందులు పంపిణీ



చేస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. కోవిడ్ మహమ్మారి ఆరోగ్యవంతులను కూడా బీపీ, షుగర్, పక్షవాతం తదితర అనారోగ్య బాధితులను చేసిందన్నారు. అనియంత్రిత మధుమేహంతో ప్రమాదకర గుండె, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు సంభవించి తీవ్ర అనారోగ్యపాలు చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అప్రమత్తంగా బీపీ, షుగర్ ను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. వీటిలో ఎక్కువగా వయస్సుతో సంబంధం లేకుండా బిపి, షుగర్ సమస్యలు అత్యధిక మందిని వేధిస్తున్నాయన్నారు. ఈ మందులు ఖర్చు నెలకు రూ. 1,000 నుండి రూ.5 వేలు పైగా ఉంటుందని, ఈ ఖర్చును సామాన్య ప్రజలు భరించలేకున్నారన్నారు. ఈ నేపథ్యంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తూ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. క్యాంపులో ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్, డి సాయికుమార్ లు వైద్యసేవలు అందించగా, కంటి వైద్యులు సూతగాని శ్రీకాంత్ కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లను పంపిణీ చేశారు. అనంతరం క్యాంపులో 100 మంది పేషంట్లకు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ ఆర్ఎంపీడబ్ల్యూఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాథ్, క్యాంపు సహాయకులు యంగల గిరి, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని ప్రెస్ క్లబ్ ఎన్నిక

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



చింతకాని మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లింగం రాంబాబు ప్రధానకార్యదర్శిగా గార్లపాటి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం చింతకాని మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) చింతకాని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లింగం రాంబాబు ప్రధాన కార్యదర్శిగా గార్లపాటి రమేష్ కోశాధికారిగా వజ్రాల వెంకట కృష్ణాచారి ఉపాధ్యక్షులుగా పెరిక నందు తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని మండల అధికారులు పలు పార్టీల నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లింగం రాంబాబు (మెట్రో ఈవినింగ్) గార్లపాటి రమేష్ (వార్త) అలవాల వెంకటనరసయ్య (సూర్య) నందు (మన తెలంగాణ)ప్రవీణ్ (జనంసాక్షి)వెంకట కృష్ణా చారి (ఆంధ్రప్రభ) నరేష్ (ప్రజాపక్షం) తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం




వైరాసూర్యమేజర్ న్యూస్: జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన లయన్స్ మహిళ వైద్యులు డాక్టర్ కాపాచంద్రకళ, డాక్టర్ తుమ్మా కవిత, డాక్టర్ పూర్ణ కంటి లక్ష్మి, డాక్టర్ దారెల్లి హరిత గార్లను ఘనంగా వారి ఆసుపత్రుల యందు సన్మానించడమైనది .ఈసందర్భాన్ని పురస్కరించుకొని మహిళల యొక్క గొప్పతనాన్ని, తల్లిగా ఇంటిలో సేవలందిస్తూ, సమాజంలోని వివిధ రకాల అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్న వారికి సేవలందించడం చాలా గొప్ప పరిణామమని భవిష్యత్తులో మరింత మంది మహిళలు వైద్య వృత్తిలో ప్రవేశించాలని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి జి డాక్టర్ కాపా మురలీకృష్ణ, రీజన్ చైర్పర్సన్ లగడపాటి ప్రభాకర్. చింతోజునాగేశ్వరరావు, డాక్టర్ తుమ్మాశ్రీనివాస్ రెడ్డి ,మాదినేని సునీత, కట్ల సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, తెల్లాకుల సందీప్ నూకల వాసు, మరికంటి రాంగోపాల్, తాళ్లపల్లి కృష్ణ, దాసరాజు కుటుంబరావు, సూతకాని శ్రీకాంత్, పనణితిసైదులు, నాగరాజు ఆసుపత్రుల సిబ్బంది

# మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి బానోతు లక్ష్మణ్ నాయక్ దరఖాస్తు



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి ఎంపీగా పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్న ఐయన్ టీ యూ సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రిటైర్డ్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (యన్ యఫ్ సీ ) ఉద్యోగి బానోత్ లక్ష్మణ్ నాయక్ గత 20 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘంగా ఉన్న ఐఎన్టీయూసీ లో కీలక నేతగా అనుభవంతో ప్రత్యక్ష రాజకీయాల్లో నేరుగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్టీ రిజర్వుడు స్థానం అయిన మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ ఈరోజు గాంధీభవన్ లో దరఖాస్తు చేయడం జరిగింది. భవిష్యత్తులో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ తరపున సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు త్వరలోనే క్షేత్రస్థాయిలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానానికి తన గురించి వివరించి కాంగ్రెస్ పార్టీకి ఐయన్టీయూసీ ద్వారా గడచిన ఎన్నికల్లో విజయాలకు తన పాత్రను తెలియజేయడంతోపాటు, కీలక నేతలను వరుసగా కలవడం జరిగిందని వివరించారు. పార్టీ అధిష్టానం గుర్తించి గిరిజన నేత అయిన తనకు అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. వారితోపాటు ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ ప్రేమ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు

# విజయవంతమైన గురుకుల ప్రవేశ పరీక్ష



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన టీఎస్. డబ్ల్యు. ఆర్. సీవో ఈసెట్ విజయవంతమైంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల కు చెందిన మొత్తం 336 మంది విద్యార్థులకు నేలకొండపల్లి గురుకుల పాఠశాల ను కేంద్రం కు ఎంపిక చేశారు. వారిలో 331 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. చీఫ్ సూపరిండెంట్ గా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.ప్రమీల,డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా ప్రభాకర్ లు ను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించారు. కేంద్రం వద్ద ఏలాంటి ఆవాంచనీయ ఘటనలు జరగకుండా నేలకొండపల్లి ఎస్సై జీ. సతీష్ బందోబస్తు ను నిర్వహించారు.

## హనుమాన్ సినిమాను ఉచితంగా వీక్షించిన తలసేమియా చిన్నారులు



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** తలసేమియా చిన్నారులు హనుమాన్ సినిమాను ఉచితంగా వీక్షించారు. అమెరికాలో నివాసం ఉంటున్న ప్రియాంక దంపతులు తలసేమియా చిన్నారుల్లో మానసిక ఉల్లాసాన్ని, ధైర్యాన్ని నింపేందుకు హనుమాన్ సినిమా ఉచితంగా చూపిస్తామని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులకు తెలిపారు. దీంతో చిన్నారులను ఆదివారం నగరంలోని ఓ థియేటర్లో హనుమాన్ సినిమాకు తీసుకెళ్లి చూపించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు పి.అనిత, పి.రవిచందర్లు మాట్లాడుతూ తమ తలసేమియా చిన్నారులను ఆదుకునేందుకు సాయం చేయడంతో పాటు వారిలో మానసిక ఉల్లాసాన్ని నింపేందుకు దాతలు ముందుక రావడం హర్షణీయమని అన్నారు. దాతల సహకారంతో తమ చిన్నారులు ఏ లోటు లేకుండా జీవిస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉపాధి కల్పన




వైరాసూర్యమేజర్ న్యూస్: మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో వారి జీవనోపాధి పోషించుకోవాలనే ఆలోచనతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు లయన్ ఏనుగు హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా శాంతి నగర్ కు చెందిన కొమ్ము భవానికి కుట్టు మిషన్ అందజేస్తూ ఆయన మాట్లాడినారు ఈ కార్యక్రమంలో రీజన్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకర్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, కట్ల సురేష్, తాడికొండ రాము, వేమిరెడ్డి రామ శేషారెడ్డి, చెడే సురేష్, ఎలమద్ది రామకృష్ణ, తదితరులు పాల్గొనినారు. తదితరులు పాల్గొనినారు.

# ప్రభుత్వ బడులు నిలబడాలి.....!

**రాష్ట్రంలో విద్యా జిల్లాల ను ఏర్పాటు చేయాలి**
**ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల ను నిలబెట్టుకోవాలని శాసనసమండలి సభ్యులు(ఎమ్మెల్సీ) అలుగుబెల్లి నర్సిరెడ్డి సూచించారు. మండల కేంద్రం లోని పంక్షన్ హాలులో ఆదివారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం కు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల ను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని అన్నారు. దీని వలన రాజ్యాంగాన్ని, వాటి విలువైన ప్రజాస్వామ్యం ను సెక్యూలరిజం, ఫెడరల్ విధానాలను నిలుపుకోగలుగుతామని అన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఒకే సంఖ్యలో పాఠశాలలు, విద్యార్థుల సంఖ్య లేరు. విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా విద్యా జిల్లాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతం పాఠశాల పర్యవేక్షణ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పేద విద్యాయులకుమెరుగైన విద్యను అందించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. సమైక్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా విడుదలలో కత్తిర పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కటారి కమిషన్ ప్రకారం విద్యారంగంకు 10 శాతం కేంద్ర బడ్జెట్ను కేటాయించాలని కోరారు. జాతీయ విద్య విధానంతో ప్రభుత్వం విద్యారంగమును దెబ్బతీస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయటం ద్వారా పేద పిల్లలకు న్యాన్యమైన విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ విద్య గురించి నేలకొండపల్లి హైస్కూల్ విద్యార్థులు చూపిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఎమ్మెల్సీ ప్రత్యక్షంగా అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులునాగ మల్లేశ్వరరావు,పి నాగేశ్వరరావు,నెల్లూరి వీరబాబు,జయవుద్దీన్,తోర్తి గురవయ్య,నవాబు సాహెబ్, సుంతరమోని నాగార్జున,అరవింద్,గోవిందరావు,మంగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను కలిసిన ' పైడిపల్లి



బోనకల్, సూర్య ( మేజర్ న్యూస్): తెలంగాణ ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కను రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం బోనకల్ మండల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆనంతరం సమస్యలతో కూడిన వినతపత్రాన్ని భట్టి విక్రమార్క కు అందించారు. బోనకల్ మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మండలంలోని గ్రామాల అభివృద్ధికి పాటు పడతానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట జడ్పీటీసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటాం

**పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి**
**తుంబూరు దయాకర్ రెడ్డి**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

టిఆర్ఎస్ పార్టీ చేసిన ఆగడాలను అడ్డుకుంటూ, అవమానాలు భరిస్తూ, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పోరాడిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరిగి తీరుతుందని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి, తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈరోజు పండితాపురం గ్రామంలో జరిగినఓ ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న దయాకర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఓడిపోయిన పార్టీకి సంబంధించిన వారు రెచ్చగొట్టి గొడవలు చేయాలని ప్రయత్నాలు చేస్తారని, ఆందోళన చెందకుండా సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేసిన తర్వాతజరిగిన అక్రమ కేసులను, జైలుకు పంపించడం లాంటి అవమానాల గురించి కార్యకర్తలు ప్రస్తావించగా ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అక్రమ కేసులు బనాయించిన వారికి తగిన సమయంలో బుద్ధి చెప్పడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితులలో కొత్తగా అవకాశం కోసం వచ్చే వారిని నమ్మే పరిస్థితి లేదని, 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఒత్తిళ్లకు, మానసికంగా కుంగిపోయారో కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని, వారికి ఎలాంటి ఆపద వచ్చినా కాపాడుకుంటామని కార్యకర్తలకు మనో ధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలోడిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి, ఏపూరి మహేందర్, షేక్ పతే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్ .బొడ్డు లక్ష్మీనారాయణ, మేకపోతుల మహేష్ బి శేఖర్. బండి లక్ష్మీనరసు. తొండల ముత్తయ్య, వెంకన్న పిచ్చయ్య ఉపేందర్ త దితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర లీగల్ చీఫ్ అడ్వైజర్ గా తాళ్లపల్లి వెంకటరత్నం నియామకం**

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 4 సమగ్ర శిక్ష ఉద్యోగ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక, ప్రధాన కార్యదర్శులు గంగుల కృష్ణారెడ్డి, తిరుందాసు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర నూతన కమిటీ లో ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, బూడిదంపాడు గ్రామ నివాసి, జెడ్. పి.ఎస్.ఎస్ మంచుకొండ కాంప్లెక్స్ లో సి.ఆర్.పి గా విధులు నిర్వహిస్తున్న తాళ్లపల్లి వెంకటరత్నం కు రాష్ట్ర లీగల్ చీఫ్ అడ్వైజర్ గా నియమించడం జరిగింది. జిల్లా, యూనియన్ లో చురుకైనా పాత్రను పోషిస్తున్నందుకు రాష్ట్ర కమిటీలో ఖమ్మం జిల్లాకు సమూచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి, సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు చిలక ప్రభాకర్, రాష్ట్ర మహిళ కమిటీ ట్రెజరర్ మారుతీ నిర్మలదేవి ఖమ్మం జిల్లా అధ్యక్షులు మోలుగురి వీరయ్య, ప్రధాన కార్యదర్శి కనకపూడి బాబురావు మరియు తోటి సి.ఆర్.పి లు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు

**కాంగ్రెస్ నాయకులతో తీన్మార్ మల్లన్న సోదరుడు**

**పెనుపల్లి సూర్య మేజర్ న్యూస్...** చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) సోదరుడు వెంకటేష్ పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులను సంప్రదించారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న చింతపండు నవీన్ కుమార్ కు మద్దతు తెలపాలని పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు రామిశెట్టి మనోహర్ నాయుడు ని కలసి కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఆరో తేదీ లోపు తమ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేయించు కోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల నరసింహారావు,రామిశెట్టి రాజారావు, వనమా సాయి ఉమేష్ చంద్ర, పులి రాంబాబు, బన్నే భద్రయ్య, గౌరాజు వెంకటేశ్వరరావు, బన్నే వెంకటేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.



# యువ నేత యుగంధర్ జన్మదిన వేడుకలు

**ఆసుపత్రి బ్రెడ్లు, పళ్ళు పేషంట్లకు పంపిణి.**
**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఖమ్మం జిల్లా యువ నాయకుడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం వియ్యం బంజర ఆర్కే ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, అలుగోజు చిన్నస్వామి, కాకా వెంకటేశ్వర్లు, కీసర శ్రీనివాసరెడ్డి, వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేకును కత్తిరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. యువనేత యుగంధర్ జన్మదినం పురస్కరించుకొని యువకులకు క్రీడా సామాగ్రి కిట్టులను ఆళ్ల రాజా కానుకగా అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు, బాలింతలకు పళ్ళు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, షేక్ కరిముల్లా, చీకటి చిన్న నరసింహారావు, పసుమర్తి ఉమా మహేశ్వరరావు, మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, నవజీవన్, రాజబోయిన కోటేశ్వరరావు, దొంతు మాధవరావు, అన్నపురెడ్డి శ్రీనివాస్, కావిడి శ్రీను, వంగా వెంకటేశ్వరరావు, వంగా దామోదర్, పసుమర్తి విశ్వనాద్, షేక్ బాషా, క్రరి కమలాకర్, కోమటి కృష్ణారావు, బల్లి కాసులు, ముక్కెర భూపాలరెడ్డి, దూదిపాళ్ల ప్రసాద్, మల్లెల రాజా, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ఘటనలకు తక్షణ స్పందన రౌతు రవి కవిత్వం

## - 'చెమట పూల తోట' పుస్తకావిష్కరణ సభలో వక్తలు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):అక్షరాన్ని ఆయుధంగా మలిచి... ప్రజల నాలుకలపై ప్రశ్నలను అతికించి..సమాజంలో జరిగే నిత్య ఘటనలకు తక్షణం స్పందించి రౌతు రవి రాసిన కవిత్వమే చెమట పూల తోట సారాంశమని పలువురు కవులు, రచయితలు, గాయకులు అభిప్రాయం పడ్డారు. ఖమ్మం లోని జెడ్పి మీటింగ్ హాల్ లో ఆదివారం చెమట పూల తోట పుస్తకావిష్కరణ జరిగింది. మేడగాని శేషగిరి అధ్యక్షత న జరిగిన సభలో పుస్తకాన్ని లెనిన్ వేషధారి నూతలపాటి అప్పారావు అవిష్కరించారు. తొలి ప్రతిని విద్యుత్ పోరాట అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ కూతురు కు, సోదరుడికి అందించారు. అనంతరం పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ రౌతు రవి కవిత్వ పద్ధతులను, పటిమను వివరించారు. రవి కవిత్వంలో మానవత్యం పరిమళిస్తోందన్నారు. ప్రశ్నించే తత్వాన్ని నేర్పుతుందన్నారు. ఈ పుస్తకంలో వ్యధార్ధ జీవుల వ్యథలే కవితలుగా ఉన్నాయన్నారు. ఈ సభలో విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ, అరుణోదయ నాగన్న,ప్రముఖ కవులు గోపగాని రవీందర్, నందిగామ రత్నకుమార్, సిరికి స్వామి నాయుడు, మువ్వా శ్రీనివాస్, గడల భాస్కర్, శిరంసెట్టి కాంతారావు, అన్వర్, షు కూర్, జగన్, ఉరిమళ్ల సునంద, రచయిత రౌతు రవి , లెనిన్ శ్రీనివాస్, నామా పురుషోత్తం, రాచమల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ గాయకులు అరుణోదయ నాగన్న, పాగి వెంకన్న, ఆసు ప్రసాద్, .మోదుగు గోవింద్, స్వప్న పాడిన పాటలు అలరించాయి.

# ధ్వజస్తంభనానికి పూజలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం



గ్రామంలో త్వరలో ఏర్పాటు చేసిన నూతన భక్తాంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి తీసుకొచ్చిన ధ్వజస్తంభాన్ని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. కంటైనర్ లో భారీ



ధ్వజస్తంభాన్ని దేవుని విగ్రహాలు గ్రామానికి తీసుకురావడంతో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున ధ్వజస్తంభం తీసుకొచ్చిన కంటైనర్ వద్దకెళ్లి కొత్తగా ఏర్పాటు చేయనున్న ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున హారతులు పట్టారు. ఫిబ్రవరి 19వ తేదీన ఆంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ట, నాగుశిల బొడ్రాయి ప్రతిష్ట, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరగనున్నాయని వైరా పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ఆరోజు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ అర్చకులు మరియు ఆలయ నిర్మాణ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఇంగువ ఆంజనేయ శర్మ, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద జాతర మేడారంలోని వనదేవతలు సమ్మక్క- సారక్క లను ఆదివారం నాడు వైరా నియోజకవర్గఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం ఆయన అనుచరులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెల పై పసుపు, కుంకుమ, బెల్లం, నూతన వస్త్రాలను సమర్పించి గిరిజన సాంప్రదాయ పద్ధతిలో అమ్మవార్లకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



# చర్యకు ప్రతి చర్య తప్పదు

- ఎం.ఎల్.ఏ దంపతులపై అవాకులు,చవాకులు పేలితే ఖబడ్దార్
- పురిటి వాసన కూడా పోని పసకందైన పార్టీపై ఏడుపెందుకు
- యుద్ధం ఇప్పుడే మొదలైంది
- ప్రతి దానికి వడ్డితో సహా తిరిగి ఇస్తాం - కాంగ్రెస్ నాయకులు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉండగా చేసిన చర్యలకు,ప్రతి చర్యలు తప్పవని హెచ్చరించారు మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి,కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు,గాదే చెన్నకేశవరావు,పసుమర్తి చందర్ రావు,కొత్తూరు ప్రభాకర్ రావులు.ఆదివారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎం.ఎల్.ఏ డా. మట్టా రాగమయిదయానంద్ దంపతులపై అవాకులు,చవాకులు పేలుతే మర్యాదగా ఉండదని ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.ఎం.ఎల్.ఏ ను అగౌరవపర్చే విధంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో సహా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గెలిచి రెండు నెలలేనని, ఇంకా పురిటి వాసన కూడా పోని పార్టీపై ఏడుపెందుకన్నారు. రెండు నెలల్లోనే అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతికి తెరలేపారని, కాంట్రాక్టర్ల బిల్లులు అపారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్యన్నారు. 15 యేండ్లు ఎమ్మెల్యేగా సండ్ర పట్టణంలో ,నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతుందన్నారు. ఇప్పటికే 2 గ్యారంటీలు అమలవుతున్నాయని, 20రోజుల్లో మరో 2 గ్యారంటీ పథకాలైన రూ.500కే గ్యాస్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాలను ప్రియాంకగాంధీ చేతుల మీదుగా ప్రారంభమవుతాయన్నారు.మరో 10 రోజుల్లో 2 పథకాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తారన్నారు.ఉత్తుతి శంఖుస్థాపనలు చేసిన సండ్ర కాంట్రాక్టర్లను,సొంత నాయకులను మభ్యపెట్టారని,నేడు ఆయన బండారం బయటపడుతుండటంతో ఏమి చేయ్యాలో తెలియక అర్ధంలేని ఆరోపణలు చేస్తున్నాడని,ఆయన మాటలను నమ్మే స్థితిలో నియోజకవర్గ ప్రజలులేరన్నారు.

**రెండు నెలలోనే రూ.100కోట్ల అభివృద్ధి పనులు**

ఎం.ఎల్.ఏ గా రాగమయి గెలిచిన రెండు నెలలోనే నియోజకవర్గంలో రూ. 100 కోట్ల అభివృద్ధి పనులు చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశారన్నారు. రూ.75కోట్ల అభివృద్ధి పనులకు నివేదికలు ప్రభుత్వానికి అందించారని. ఇరిగేషన్ చెక్ డ్యాంల కింద రూ.38కోట్లు విడుదల అయ్యాయన్నారు. అర్.అండ్.బి ద్వారా కిష్టారం నుంచి పెంట్లం వరకు రహదారి నిర్మాణానికి రూ.22కోట్లు, లంకపల్లి నుంచి నీలాద్రి వరకు రహదారి కోసం రూ.9కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ రెండు నెలల కాలంలోనే ఇంత పెద్ద మొత్తంలో నిధులు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే రాగమయిదయానంద్ కే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను,సొంత నాయకులను మభ్యపెట్టటానికి 1000 ఉత్తుత్తి శంఖుస్థాపనలు చేసిన ఘనత సండ్రకే దక్కిందన్నారు.మీ హాయంలో జరిగిన నిధులు లేని పనులను సాక్షాలతో సహా బయటపెట్టటానికి మేము సిద్దంగా ఉన్నామని ,మీరు సిద్దమేనా అని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివా వేణుబాబు, నాయకులు కొత్తూరు ప్రభాకరరావు, బండి గుర్నాధరెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఉడతనేని అప్పారావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, నరుకుళ్ళ అప్పారావు,ధనుంజయ్,కృష్ణారెడ్డి,పసుమర్తి చందర్ రావు,కమల్ పాషా,ఏనుగు సత్యనారాయణ,పొట్లపల్లి వెంకటేశ్వరరావు,చిన్న సత్యం,చంద్రశేఖర్ రెడ్డి,గడిపర్తి శ్రీను,వంకాయలపాటి వెంకటేశ్వర రావు,భరత్ భత్తుల,దిలీప్,మహేష్,సందీప్,అజయ్,కిచ్చా తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు పంపిణీ



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ప్రముఖ వైద్యులు ఎం.వి రామచంద్రరావు, ద్వితీయ కుమారుడు ఫిష్ పుట్టినరోజు సందర్భంగా యువ సేవా సమితి ఆద్వర్యంలో ఎన్టీఆర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లను అందివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు శ్యామ్ వెంకీ మాట్లాడుతూ వెయ్యి మంది విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లను దాతల సహకారంతో అందించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు...

# ఉత్తమ అవార్డు గ్రహీతకోటపాడు మహిళా సర్పంచ్ కు అఖిల భారత యాదవ మహాసభ ఘన సన్మానం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):రఘునాధపాలెం మండలం కోటపాడు గ్రామపంచాయతీ రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత మహిళా సర్పంచ్ బాతుల రమణ- సుధాకర్ యాదవ్ దంపతులను అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోడిలో వెంకన్న లు ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ భర్త ప్రోత్సాహంతో మహిళా సర్పంచుగా గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మచ్చలేని సర్పంచ్ గా ప్రజలకు దగ్గరుండి ప్రజా సేవ చేసినందుకు, జిల్లాకు ప్రకటించిన ఏడుగురు ఉత్తమ సర్పంచులలో యాదవ కులానికి చెందిన మహిళకు ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ వారు చేసినఒత్తిళ్లకు లొంగి పోకుండా భయపడకుండా , ఎన్ని అడ్డంకులు ఎదురైనా తట్టుకుని నిలబడటం చాలా గర్వంగా ఉందని వక్తలుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రమణ, బరిగల ఉపేందర్, గొర్రెల సంఘం అధ్యక్షులు చంద్రకాని వెంకన్న, బాతుల మహేష్, కటారి సతీష్, జాల చిన్న లింగయ్య మేడబోయిన రమేష్,బాతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# అంజనాద్రి దివ్యక్షేత్రానికి ఎకరం పొలం వితరణ



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని బనిగండ్లపాడు, బుచ్చిరెడ్డిపాలెం గ్రామాల మధ్య ఉన్న అంజనాద్రి ఆలయానికి ఆదివారం వంగవీడు గ్రామానికి చెందిన చీదిరాల సత్యనారాయణ, కృష్ణవేణి దంపతులు సర్వేనెంబర్ 186/1/1/2 గల తమ ఎకరం భూమిని ఉచితంగా అంజనాద్రి దేవాలయానికి బనిగండ్లపాడు, బుచ్చిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు, ఆలయ అర్చకుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, ఆలయ అర్చకులు వేదాంతం రాధాకృష్ణమూర్తి చార్యులు,మాజీ సర్పంచ్ యరమల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు యన్నం సత్యనారాయణరెడ్డి,కోన సత్యనారాయణ గుప్తా,జవ్వాజి భాస్కరరావు,యరమల నరసింహారెడ్డి,కర్నాటి శ్రీనివాస రెడ్డి,జంగా శేషరెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, యరమల కృష్ణారెడ్డి, మాజీ కృష్ణారెడ్డి, శెట్టిపల్లి వెంకటరామిరెడ్డి,కోనా మల్లికార్జున్, శీలం రామ్మోహన్ రెడ్డి,పత్తి అప్పారావు, వెంకటేశ్వరరావు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

**తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం**









**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక బైపాస్ రోడ్డు లోని సప్తపది ఫంక్షన్ హాల్లో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం తుమ్మల అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రముఖ పిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్ ప్రారంభించారు,అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేయడం కోసం బారులు తీరడంతో విశేష స్పందన లభించినట్లైంది,రికార్డు స్థాయిలో దాదాపు అయిదు వందల మంది రక్తదానం చేశారు,అంతే కాకుండా కార్యకర్తలతో పాటు స్వయంగా యుగంధర్ ర్రక్తదానం చేశారు. ఆ తరువాత జరిగిన కార్యక్రమంలో అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బారీ కేకును తుమ్మల యుగంధర్ కట్ చేశారు.ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా అభిమానంతో ఇన్ని వందల మంది రక్తదానం చేయడం గర్వంగా వుందని,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద,నా మీద వున్న అభిమానం,ప్రేమతో కార్యకర్తలు చేసిన రక్తదానం ఎంతో మంది తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రాణాలు నిలబెడుతుందని అన్నారు.రాబోయే రోజుల్లో తుమ్మల నాగేశ్వరరావు ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి,సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని,నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని,గత ఎన్నికల్లో ముఖ్యంగా యువత తుమ్మల నాగేశ్వరరావు గెలుపులో అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ప్రముఖ పాత్ర పోషించిందని వారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని,నా జన్మదినం సందర్భంగా ఇన్ని వేలమంది కార్యకర్తలు హాజరై నన్ను ఆశీర్వదించినందుకు వారికి నా జీవితాంతం రుణపడి ఉంటానని,భవిష్యత్తులో వారందరికీ అండదండగా ఉంటానని,మీ ప్రేమా,అభిమానాలు ఇలాగే కొనసాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, కార్పొరేటర్లు కమర్తపు మురళి,చావా నారాయణరావు,మిక్కిలినేని మంజుల నరేందర్, రావూరి కరుణా సైదాబాబు, మలీదు జగన్,మలీధు వెంకటేశ్వర్లు,చంద్రకాని చంద్రం,మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు,మహ్మద్ అశ్రీఫ్,పోట్ల వీరేందర్,షేక్ అబ్దుల్ రషీద్,సాధు రమేష్ రెడ్డి,తుపాకుల యలగొండ స్వామి,బాణాల లక్ష్మణ్,బొమ్మ ఉదయ్,నాళం సతీష్,మహిళా కాంగ్రెస్ నాయకులు చల్లా ప్రతిభా రెడ్డి,బిక్కసాని స్వరూపా రాణి,మేదరమెట్ల స్వరూప తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తప్పుడు సమాచారం తో పాస్ పోర్ట్, పాన్ కార్డ్ పొందిన బంగ్లాదేశీయులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మ (సూర్య బ్యూరో):** 19 ఏళ్ల క్రితం భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి ఖమ్మం నగరానికి చేరుకొని తప్పుడు సమాచారంతో ఆధార్ కార్డ్ తద్వారా పాస్‌పోర్ట్ , పాన్ కార్డ్ పొందిన నాలుగురు బంగ్లాదేశీలను ఖమ్మం త్రీటౌన్ పోలీస్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి ఖమ్మంలో ఏవరైన నివాసం వున్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాంటి వారు ఏవరైనా వుంటే స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా విదేశీ పౌరులు సందర్శించే / బస చేసినట్లయితే చట్ట ప్రకారం పోలీసులకు తెలియజేయాలని సూచించారు.అరెస్ట్ అయిన వారిలో బంగ్లాదేశ్ దేశంలోని శ్యామ్ కుర్ యూనియన్ లోని, జెనైద జిల్లా, మహేష్ పుర్ సబ్ జిల్లా, గుర్థః పోస్ట్, డకాటియ గ్రామానికి చెందిన ఏ-1 నిందుతుడు మొహమ్మద్ నూర్ నబీ షేక్ నూర్ నబీ, 32 సం.లు, ఏ-2 నిందుతుడు మొహమ్మద్ సాగర్ బోడ సాగర్, 24 సం.రాలు, ఏ-3 నిందుతుడు షేక్ జమీర్ మహమ్మద్ జమీర్, 30సం,,రాలు ఏ-4 నిందుతుడు మహమ్మద్ అమినూర్ మండల్, 26 సం,,రాలు, వున్నారు.ఏ-1, ఏ-2 నిందుతులకు సోదరి ఏ-3 నిందుతుడికి దూరపు బందువైన శాగురి ఖాటూన్ శిల్ప అనే మహిళ చాలా సంవత్సరాలు క్రితం బంగ్లాదేశ్ దేశం నుండి అక్రమంగా కలకత్తా, ముంబాయికి వచ్చి బోడ రాములుతో కలసి సహజీవనం చేసి పనుల కోసం ఖమ్మం వచ్చి శ్రీనివాస్ నగర్ లో నివాసం వుండేవారు. ఈ క్రమంలో ముందుగా బంగ్లాదేశ్ లో వుండే సోదరులు అయిన ఏ-1 నిందుతుడు మొహమ్మద్ నూర్ నబీ షేక్ నూర్ నబీ, తరువాత మరో ఏ-2 నిందితుడు మొహమ్మద్ సాగర్ బోడ సాగర్, కొంతకాలం తరువాత బందువైన ఏ-3 షేక్ జమీర్ మహమ్మద్ జమీర్, కూడా అక్రమంగా భారతదేశంలోకి వచ్చి ఖమ్మం నగరంలో శ్రీనివాస్ నగర్ లో వుంటున్న సోదరి ఇంటికి చేరుకున్నారు.మొదటగా ఆధార్ కార్డులు ఇస్తున్న సమయంలో ఖమ్మం వర్తక సంఘం భవనంలో వెళ్లి ఎటువంటి డాక్యుమెంట్లు ఇవ్వకుండా ఆధార్ కార్డును పొందారు. అప్పుడు ఏ 1 పేరు మొహమ్మద్ నూర్ నబి అయినప్పటికీ షేక్ నూర్ నబిగా తప్పుడు సమాచారంతో ఆధార్ కార్డు పొందగా, ఏ-2 నిందుతుడు బావ పేరు అయిన బోడ రాములు ను తండ్రిగా, అక్క అయిన శిల్పను అమ్మగా తప్పుడు సమాచారం నమోదు చేసి ఆధార్ కార్డును పొందాడు. ఏ-3 మొహమ్మద్ జమీర్ అయినప్పటికీ.. షేక్ జామీర్ గా తప్పుడు సమాచారంతో ఆధార్ కార్డు పొందాడు. ఏ-4 నిందుతుడు బంగ్లాదేశ్ నుండి వచ్చి బెంగళూరుకు వచ్చి ఎటువంటి డాక్యుమెంట్లు ఇవ్వకుండా ఆధార్ కార్డులు పొంది..అక్కడే సెంట్రింగ్ పని చేసుకుంటూ... కలకత్తాకు చెందిన ఒక మిత్రుని ద్వారా ఆరు సంవత్సరాల క్రితం ఖమ్మం కు వచ్చి ఇక్కడే సెంట్రింగ్ పని చేసుకుంటూ ఉంటున్నాడు. తర్వాత ఏ 1, ఏ 2, ఏ 3 నిందుతులు ఆధార్ కార్డును ఉపయోగించి పాన్ కార్డు, ఓటరు కార్డు, ఏ 2, ఏ-3 నిందుతులకు ఇండియా పాస్‌పోర్ట్ కూడా పొందారు. ఏ-1 కు దరఖాస్తు చేసుకున్న ఇంకా పాస్ పోర్ట్ రాలేదు. ఏ-1 నిందుతుడు ఖమ్మంలోనే సుందరయ్య నగర్ కు చెందిన దుగ్గిరాల కుమారిని 2018 లో పెళ్లి చేసుకొని, భార్య పేరును షేక్ సోఫియా గా మార్చుకుని, ప్రస్తుతం శ్రీనివాస్ నగర్ లోని కాల్వకట్ట దగ్గర సొంతంగా ఇల్లు కట్టుకొని, సెంట్రింగ్ పని చేసుకుంటూ...భార్య, పిల్లలతో కలసి జీవనం సాగిస్తున్నాడు.ఏ-2 నిందుతుడైన మొహమ్మద్ సాగర్ బోడ సాగర్, సెంట్రింగ్ పనుల నిమిత్తం బెంగళూరుకు వెళ్ళి షేక్ రిమ అనే మహిళతో పెళ్లి చేసుకొని ఖమ్మం తీసుకువచ్చి, భార్య, ఇద్దరు పిల్లలతో ప్రస్తుతం పండ్ల వ్యాపారం చేస్తూ..ఖమ్మం లోని నాయుడుపేటలో నివాసం ఉంటున్నాడు.ఏ-3 షేక్ జమీర్ మహమ్మద్ జమీర్, 30 సం,,రాలు,నివాసం శ్రీనివాసనగర్, ఖమ్మం. దూరపు బంధువైన ఏ-1నూర్ నబి తో వాళ్ల అక్క అయిన శాగూరి ఖాటున్ దగ్గరికి వచ్చి, సెంట్రింగ్ పని చేసుకుంటూ కలకత్తాకు చెందిన మనీషాను పెళ్లి చేసుకొని, ఖమ్మంలోనే భార్య ,పిల్లలతో ఉంటున్నాడు..ఏ-4 నిందుతుడు మహమ్మద్ అమినూర్ మండల్, 26 సం,,రాలు, 11 సంవత్సరాల క్రితం బెంగళూరుకు వచ్చి, అక్కడ సెంట్రింగ్ పని చేసుకుంటూ..., కలకత్తాకు చెందిన ఒక మిత్రుని ద్వారా సుమారు 6 సంవత్సరాల క్రితం ఖమ్మం కు వచ్చి శ్రీనివాస్ నగర్ లో సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవినం సాగిస్తున్నాడు. బెంగుళూరులో ఉన్నప్పుడు ఆధార్ కార్డులు ఇస్తున్న సమయంలో ఎటువంటి డాక్యుమెంట్లు ఇవ్వకుండా ఆధార్ కార్డును పొందాడని తెలిపారు

## ఈ నెల 7 న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పై అవగాహన సదస్సు

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం,(సూర్య బ్యూరో ):ఈ నెల 7, బుధవారం న స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద గల టి.టి.డి.సి. సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ “ప్రధాన మంత్రి విశ్వకర్మ” అని పిలవబడే కొత్త పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సదస్సు ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం సాంప్రదాయ/అసంఘటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారు చేయువారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యంగా వినియోగించుకోవడమని ఆయన అన్నారు. వృత్తి కళాకారులు, హస్తకళాకారులు సంపన్న సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, మరింత అభివృద్ధి చేయటం, వాటిపై అవగాహన పెంపొందేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహనా సదస్సులో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొంటారని, కమ్మరులు, స్వర్ణకారులు కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు మొదలైన వృత్తులలో నిమగ్నమై వున్న సాంప్రదాయ చేతివృత్తులవారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓవర్ టేక్ చేసే ప్రయత్నంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

**కూలీల ట్రాక్టర్ పల్టీ.. 11 మందికి గాయాలు**

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) : బోనకల్ ఆర్వోబీ పై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా 11 మందికి గాయాలు కాగా ,ఆరుగురు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన 16 మంది కూలీలు ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో మిరప తాలుకాయ ఏరేందుకు పనులకు వెళ్లారు. తిరిగి ట్రాక్టర్ పై ఇంటికి వస్తున్న క్రమంలో బోనకల్ వైపుకు రెండు ద్విచక్ర వాహనదారులు ఒకే వైపు వస్తున్నారు. ఆ ద్విచక్ర వాహనదారులు ఇరువురు ఓవర్టేక్ చేసుకునే ప్రయత్నంలో ఒక బైక్ పై ఉన్న యంద్రాతి వెంకటేశ్వర్లు (45) ఎదురుగా వస్తున్న కూలీల ట్రాక్టర్ కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ సడెన్ బ్రేకులు వేయగా కూలీల ట్రక్కు పల్టీ కొట్టింది. అందులో ఉన్న కూలీలు ఆర్వోబి సైడ్ వాల్ కి తగిలి కిందపడ్డారు. ఈ సంఘటనలో కూలీలు బోయినపల్లి ఉమ, చేబ్రోలు మంగమ్మ, బోయినపల్లి రమ్య, బందం ఉమ, బోయినపల్లి బాగ్యలక్ష్మీ, బోయినపల్లి నాగేంద్ర, చేబ్రోలు క్రిష్ణవేణి, బోయినపల్లి భూలక్ష్మీ, వత్సవాయి నాగమణి, యర్రగాని నాగరాణి లతో పాటు విద్యార్థులు బందం జ్యోత్స్న, బోయినపల్లి అఖిల్, బందం హర్షవర్ధన్, నిహారిక, ప్రవళికలకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఆదివారం సెలవు కావడంతో తల్లిదండ్రులు వెంట విద్యార్థులు వెళ్లినట్లు తెలిసింది. మూడు సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారి దనుష్ కి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలపాలైన 11 మందిని 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు వెంకటేశ్వర్లుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన కూలీలకు 108 సిబ్బంది నంద్రు మనోహర్, వెంకట్రావులు ప్రధమ చికిత్స చేశారు.

# దేశవ్యాప్త సమ్మె ప్రజానికానికి దిక్సూచి కావాలి



**– బీజేపీనీ గద్దె దించేవరకు కార్మికులు, కర్షకులు నడుం బిగించాలి.**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అన్ని రంగాల కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజే.రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన సోషల్ మీడియా జిల్లా వర్క్ షాప్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎజే.రమేష్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చటాల్న 4 కోడ్ ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాల రద్దు వల్ల కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లాభాలు సమకూర్చటం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక సంక్షేమంపై కార్మిక హక్కులపై దాడి చేస్తుందని విమర్శించారు కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జరుగుతుందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు కర్షకుల హక్కుల పైన చేస్తున్న దాడి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తుందని పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న నిర్మాణ రంగానికి తగిన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని పేర్కొన్నారు నిర్మాణరంగ కార్మికుల్లో సంక్షేమ పథకాల అమలుకు ఏర్పాటు చేయబడిన సంక్షేమ బోర్డులను కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిఐటియు పేర్కొన్నది. 1996 కేంద్ర చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం నిర్మాణంగా కార్మికులపై ఉందని గుర్తు చేశారు రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా మోటార్ సైకిల్ పంపిణీ చేపడతామని వాగ్దానం చేసి అమలు చేయలేదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మోటారు సైకిళ్ళు పంపిణీ పథకాన్ని ప్రారంభించాలని సిఐటియు డిమాండ్ చేసింది. వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బును కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొనాలని అన్నారు. అన్ని రంగాల కార్మికులు పని కేంద్రాలతో పాటు నివాస ప్రాంతాల్లో సైతం కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని పిలుపునచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రమేష్ సోషల్ మీడియాలో, మొబైల్ ద్వారా పోస్టర్స్, వీడియోస్ విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, పిట్టల అర్జున్,నభి, దొడ్డ రవి, సత్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఏఐటీయూసీ గెలిచి నెల దాటినా గుర్తింపు సంఘం సర్టిఫికెట్ ఇవ్వలేదు

**– సంస్థలో మితిమీరిన రాజకీయ జోక్యమే ఇందుకు కారణం**

**– ఏఐటియుసి డిప్యూటీ కార్యదర్శి కె.సారయ్య**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియు గెలిచి నెలరోజులు దాటినా యజమాన్యం ఇంకా నియామక పత్రాన్ని ఇవ్వకపోవడం దురదృష్టమని, సంస్థలో మితిమీరిన రాజకీయ జోక్యమే కారణమని, పైరవీలకు అంతులేకుండా పోయిందని వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.సారయ్య ఆరోపించారు. ఆదివారం స్థానిక విఠల్ రావు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సారయ్య మాట్లాడారు. గత ప్రభుత్వం అనుబంధ సంఘం కాలపరిమితి ముగిసినప్పటికీ ఎన్నికల జరుపుకుండా సింగరేణిలో కోర్టు ద్వారా అడ్డుకోవడం దానికి దీటుగా ఏఐటీయూసీ కోర్టు ద్వారానే ఎదుర్కొని సింగరేణిలో పది సంవత్సరాలుగా ఎన్నికల జరుపకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం మెడలు వంచి సింగరేణిలో ఎన్నికల జరిపించినప్పటికీ ఇంకా పాత ధోరణి కొనసాగుతున్నదని ఆయన విమర్శించారు. గెలిచి నెల అవుతున్న ఆర్ ఎల్ సి గాని, సింగరేణి యాజమాన్యం గాని గుర్తింపు సంఘంగా నియామక పత్రాన్ని ఇవ్వకపోవడం బాధాకరమని వారన్నారు. దీని వల్ల స్ట్రక్చర్ మీటింగ్ లలో గాని, డైరెక్టర్స్ మీటింగ్ లలో పాల్గొనే అవకాశం లేకుండా పోయిందని, కేంద్రం ప్రవేశపెట్టిన 44 డిమాండ్స్ లను నాలుగు కొడ్లుగా విభజించి కార్మికులకు అన్యాయం జరిగే పక్షంలో గుర్తింపు సంఘంగా ఆ యొక్క మీటింగ్స్ లో పాల్గొని కార్మికుల హక్కులను కాపాడవలసి ఉన్నదన్నారు. 2023 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలో మెడికల్ అన్ఫిట్ ద్వారా దిగిపోయిన కార్మికుల పిల్లలకు, అదేవిధంగా పెండింగ్లో ఉన్న క్లర్క్ పోస్టులకు ఈ నెల 6 ,7న హైదరాబాద్లో మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు ఇవ్వడం కోసం సింగరేణి యాజమాన్యం సిద్ధమవుతున్న తరుణంలో దీన్ని పూర్తిగా ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఉండకూడదని ఎన్నికల సమయంలోనే రాష్ట్ర మంత్రులతో మాట్లాడటం కూడా జరిగిందని, మళ్లీ గత ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం కూడా చేస్తే దాన్ని ఎంతవరకు సహించేది లేదని, ఎట్టి పరిస్థితుల్లో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ నియామక పత్రాన్ని వెంటనే అందించి కార్మికులకు సంబంధించిన ఏ విషయాలైనా కార్మిక సంఘాలు సింగరేణి యాజమాన్యం పరిధిలోనే జరగాలన్నారు. కేఓసీకి సంబంధించిన బొగ్గు వెలికితీతను అరవిందో కంపెనీకి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని, సింగరేణి ద్వారానే బొగ్గును వెలికి తీయాలని మంత్రి బట్టితో చర్చించడం జరిగిందని, దీని గురించి 2000 సంవత్సరంలో బొగ్గును వెలికి తీసే ప్రక్రియ అగ్రిమెంట్లో పొందుపరిచి ఉందని, దానితోపాటు గుండాల్లో బొగ్గు నిక్షేపాలను గుర్తించి నప్పటికీ బావులను ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ దాసరి రాజారాం, ఏఐఎస్ఎఫ్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్‌లు భారీ కేకును కట్ చేసి యువ నాయకుడు తుమ్మల యుగంధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలలో భారీగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావు గంగాధర్‌రావు, అత్తులూరి వెంకటరామారావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, మండల నాయకులు ఎర్ర గొర్ల రాధయ్య, పర్వత నేని ప్రసాద్, రావు పండు బాబు, ఎల్లిన మురళి, బుద్దే కోటేశ్వరరావు, చిన్న శెట్టి యుగంధర్, టిడిపి మండల నాయకులు ఎండి వలీ పాషా, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకుడు జేమ్స్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న శెట్టి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నవభారత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు







పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణపరిధిలోని నవభారత్ పాఠశాల 44 వార్షికోత్సవ వేడుకలు స్థానిక నవనగర్‌లోని నవకళా భారతిలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ నవ కళోత్సవ్‌కు ముఖ్య అతిథిగా హైదరాబాద్ జె.ఎన్.టి.యు. డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ యం.ఇందిరారాణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపల్ యం.వి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థి దశలోనే ఆలోచనలను, ప్రణాళికలను సంసిద్ధం చేసుకోవాలని, వారికి తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో అవసరం అని సూచించారు. నిర్దిష్ట ప్రణాళిక, సమయపాలన, స్వీయ క్రమశిక్షణ విద్యార్థికి ఎంతో ముఖ్యమని సూచించారు. తదుపరి నవలిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.వి.శరత్ బాబు ఈ విద్యా సంవత్సరం నవభారత్ పాఠశాల నుండి అత్యధికంగా అన్ని రంగాలలో జాతీయ స్థాయికి ఎదిగారని, వీరికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రుల సహకారం గర్వింపదగినదని కొనియాడారు. తదుపరి చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సీతాపరిణయం ధారావాహిక, పంచభూతాల నృత్యం, సార్ హడ్ క్ వీర్ మైమ్ షో,నటరాజ నృత్యం (శివతాండవం), గుస్సాడి నృత్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. బోర్డు పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.కృష్ణ, నవ భారత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.శ్రీదేవి సమన్వయకర్తగా వ్యవహరించారు.

## కొమరారంలో యూనియన్ బ్యాంకు ను ఏర్పాటు చేయాలి

**– రైతులకు తక్షణమే పంట రుణాలు ఇవ్వాలి**

**– యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ధారావత్ చంద్రశేఖర్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు మండలం చుట్టుపక్కల గ్రామాల రైతుల సౌలభ్యం కోసం కుమరారం కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ను నెలకొల్పాలని బ్యాంకు డీజీఎం హనుమంత రెడ్డిని యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ధరావత్ చంద్ర శేఖర్ కోరారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక వినతి పత్రం అందజేశారు. ఇల్లందు యూనియన్ బ్యాంకులో ఆదివాసి గిరిజనులు పంట రుణాల కోసం అస్తమానం తిరుగుతూ రోజుల తరబడి తిండి తిప్పలు లేకుండా బ్యాంకు చుట్టూ ప్రదర్శనలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. కాబట్టి రైతుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే పంట రుణాలు ఇప్పించేందుకు తగు ఏర్పాటు చేయాలని డీజీఎం ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరేష్, భూక్య రమేష్, బానోతు వెంకటేష్, ధారావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# వామ్మో వానరం....





**-ఆహార వేటలో వనాన్ని వీడి జనం లోకి**
**-కోతుల బెడద తో గూడెంలో హడల్**
**-మార్కటాల ముప్పట దాడి లో గాయలపాలవుతున్న జనాలు**
**-చర్యలు చేపట్టండి మహాప్రభో అంటూ జనాల వేడుకోలు**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -కొద్దీ కొద్దిగా వనాన్ని వీడిన వానరులు వాటి సంతతిని పెంచుకుంటూ ప్రజల్లో అల్లకల్లోలాన్ని సృష్టిస్తున్నాయి. దశాబ్ద కాలంగా జనాలను బెదిరిస్తూ దర్జాగా బ్రతికేస్తున్నాయి. ఆహార వేటలో జనాలపై ఆధిపత్యాన్ని చేలాయిస్తున్నాయి. ఉదయం లేస్తే గుంపులు గుంపులు ఏర్పడి స్కూల్ కి వెళ్లే పిల్లలను, పాదచారులను, ఇళ్లలో వుండే వారిని సైతం బెంబేలెత్తిస్తున్నాయి. అందిన కాడికి వస్తువులను ఎత్తుకుపోతూ జనాలని పరుగులు పెట్టిస్తున్నాయి. సామాన్యుల రేకుల ఇళ్ల ను, పెంచుకున్న మొక్కలను కోతి చేష్టలతో పాడుచేస్తు విసుగు తెప్పిస్తున్నాయి. పండ్ల, కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వ్యాపారులు.

**-పట్టించుకుంటలేరు....**

కోతుల బెడదతో గూడెం వాసులకు తిప్పలు తప్పడం లేదు. గల్లీ గల్లీ లో గుంపులుగా దర్శనమిస్తు మార్కట మూకలు పాదాచారుల నుండి ఇళ్ళలో వుండే వారిని సైతం భయబ్రాంతులకు గురిచేస్తూ ముప్పేట దాడి చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోతుల దాడుల్లో గాయపడుతున్న వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. రోజు కొత్తగూడెం లో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఎక్కడో ఒకచోట గాయలపాలవుతునే ఉన్నారు. ప్రజల గోడును పట్టించుకునే నాధుడే కారువయ్యాడని స్థానికులు వాపోతున్నారు. కోతుల బెడద కొంతవరకు తప్పించేందుకు కొండముచ్చులను రంగంలోకి దింపుతున్నప్పటికి ఆశించిన ఫలితం ఇవ్వడం లేదనేది జగమెరిగిన సత్యం. కోతుల బెడద నివారణ చర్యలు చెప్పట్టాలని ప్రజలు మొత్తుకుంటున్నా మున్సిపల్ సిబ్బంది వాటి ఊసే పట్టించుకుంటలేరని ప్రజలు వాపోతున్నారు. ఇక ఓట్ల సమయం లో దండాలు దస్కాలు పెట్టె రాజకీయ నాయకులకు వానరాలు ఓ సమస్య గా కనిపించడం లేదా అని ప్రశ్నిస్తూ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. జనాలను ఇబ్బందులు పెడుతూ... దాడులు చేస్తూ..కరుస్తూన్న కోతులను పట్టి అడవుల్లో వదలాలని గూడెం వాసూలు డిమాండ్ చేస్తున్నారు.

# రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం 1/59 ముద్దు... 1/70 ఉండాలి

**- గిరిజనేతరులరా... ఏకం కండి**
**- రెగ్యులేషన్‌ను 1/70 నుండి ఏ ప్రభుత్వం అమలు చేయలేదు**
**- 1/70 యాక్ట్‌పై విలేకరులతో సీనియర్ న్యాయవాది రమణారెడ్డి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - నూతనంగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనేతరులు తమకు ఆటంకంగా ఉన్న 1/70 యాక్ట్‌ను ఉంచాలని... రెగ్యులేషన్ ప్రకారం 1/59 చట్టాన్ని అమలు చేయాలని ఎప్పటి నుండో కోరుతున్నట్లు సీనియర్ న్యాయవాది సూరెడ్డి రమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తనను కలిసిన విలేకరులతో గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి ఈ చట్టాలపై సుదీర్ఘంగా వివరించారు. ఇప్పటికే 1/70 చట్టంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని, సదరు న్యాయస్థానం విచారణకు స్వీకరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని షెడ్యూల్ ప్రాంతాల్లో 1/70 చట్టం మూలంగా రాజ్యంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని గిరిజనేతరుల జీవన హక్కులకు ముప్పు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ఆర్టికల్ 244(1) కింద రాష్ట్ర గవర్నర్ తన సొంత అధికారాన్ని వినియోగించి ఈ రెగ్యులేషన్ తనకు ఇచ్చిన అదికార పరిమితులకు మించి భావించినట్లయితే తక్షణమే 1/70 చట్టానికి సవరణ చేసుకోవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీని వలన గిరిజనులకు నష్టం జరుగుతుందా... లేదా అనే విషయానికి మాత్రమే ట్రైబల్ అడ్వాసైరి కౌన్సిల్‌ను సంప్రదించే అవకాశం కూడా ఉందన్నారు. రాజ్యాంగంలో గవర్నర్‌ను సంప్రదించమని మాత్రమే సూచించినట్లు తెలిపారు. కానీ వారి రెగ్యులేషన్‌తో పనిలేదని ఉదాహరణకు గవర్నర్ కోయ కులానికి చెందిన భూమిని లంబాడి కులం వారు కొనుగోలు చేయకుండా చేయాలనుకుంటే మాత్రం గవర్నర్ ట్రైబల్ అడ్వాసైరి కౌన్సిల్‌ను సంప్రదించే అవకాశాన్ని చట్టంలో వెసులుబాటు కల్పించిందన్నారు. అలాగే 1/70 రెగ్యులేషన్‌ను చేయమని ట్రైబర్ అడ్వాసైరి కౌన్సిల్ సిఫారసు కూడా చేయలేదని గవర్నర్ మాత్రమే చేయవచ్చునని సూచించినట్లు తెలిపారు. రాజ్యాంగం విరుద్ధం ఎలా అంటే రాజ్యాంగంలోని 244 (1)(5వ షెడ్యుల్) ప్రకారం గవర్నర్ గిరిజన ప్రాంతాల్లోని గిరిజనుల భూమి అన్యక్రాంతం కాకుండా ఉండేందుకు, గిరిజనుల భూమిని గిరిజనేతరులు కొనవద్దని కౌలుకు గానీ, అద్దెకు కానీ తీసుకోరాదని రెగ్యులేషన్ చేయవచ్చునని సదరు చట్టంలో పేర్కొన్నట్లుగా వివరించారు. ఒక గిరిజనుడి భూమిని ఇంకొక గిరిజనుడు కూడా కొనుగోలు చేయకుండా కూడా రెగ్యులేషన్ చేయవచ్చునని అది 5వ షెడ్యుల్‌లో చెప్పడం జరిగిందని వివరించారు. అంతేకాకుండా గిరిజన ప్రాంతాల్లోని రెవెన్యూ గ్రామాల్లో జనాభా దామాషా ప్రకారం సదరు చట్టాన్ని అమలు చేస్తే బాగుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గిరిజనులు చట్టం ఉందని అక్రమ పద్దతుల్లో గిరిజనేతరుల జీవనాదారమైన వ్యవసాయభూమిని కాజేయాలని ఐక్యంగా పోరాడుతుంటే గిరిజనేతరులు మాత్రం తమ నోటికాడ కూడు పోతుందని ఇలా చేతులు కట్టుకొని కూర్చోవడం పద్ధతేనా... అని ప్రశ్నించారు. గిరిజనేతరులు వారి కనీస హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అడగనిదే... అమ్మైనా... అన్నం పెట్టదన్న చందంగా ప్రజాస్వామ్యంలో ప్రజలు ముందుకు వచ్చి అడగనిదే.. ప్రభుత్వాలు కూడా చేయలేవన్నారు. పాత రోజుల్లో గిరిజనులంటే నాగరిక మానవుడిని చూసి పక్కకు వెళ్లేవారని కానీ... నేడు పెరుగుతున్న నాగరికతతో పాటు కంప్యూటర్ యుగానికి కూడా గిరిజనులు సొంతం చేసుకొని నాగరికతకు అలవాటు పడి గిరిజనేతరులపై దాడికి సిద్దం కావడమనేది బాధకంగా ఉందన్నారు. ఏది ఏమైనా... 1/70 చట్టం విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం ప్రాంతానికి చెందిన న్యాయవాది రమణారెడ్డి 2022, జులై 2న కేసు డైరీ నెం.20830/2022న దాఖలు చేసిన ఎస్ఎల్‌పిపై జనవరి,13న సుప్రీంకోర్టులో వాదనాలు కూడా జరిగాయని తెలిపారు. సుప్రీంకోర్టులో వాదనలు విన్న న్యాయమూర్తి దర్మాసనం కేసును విచారణకు స్వీకరిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేకపోతే కేసులు తప్పవు

**-వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకటప్పయ్య**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై వాహనాలు తిరిగితే కేసులు నమోదు చేస్తామని ఈ బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీలో భాగంగా పినపాక మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహన నియమావళిని పాటించాలని అన్నారు. వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనదారులు ముఖ్యంగా హెల్మెట్ ను ధరించాలని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకపోయినా, నెంబర్ ప్లేట్ బ్లర్ చేసిన కేసులు తప్పవన్నారు. అలాగే పెండింగ్ చలనాలు సైతం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరీష్‌రావుని కలిసిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - మణుగూరు పట్టణ కేంద్రంలో హనుమాన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం మాజీ శాసనసభ్యులు రేగా కాంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ గ్రంధాలయ చైర్ మెన్ దిండిగల రాజేందర్,ముస్లి మైనారిటీ నాయకులు ఎస్ కే మునీర్ పాషా, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్ లు మాజీ మంత్రి హరీష్ రావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధనకై చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపైకే ఆక్రమణతో వ్యాపారాలు

**- పార్కింగ్ స్థలం లేక ద్విచక్ర వాహనదారుల అవస్థలు**
**- నిత్యం బొగు లారీలతో రద్దీగా ఉండే సెంటర్**

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - నిత్యం బొగ్గు లారీలతో రద్దీగా ఉండే కూడలిలో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఉన్న ఇరుకు రోడ్డుపైకే ఆక్రమణలతో వ్యాపారాలు పెట్టించి సొమ్ము చేసుకుంటుండంతో ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పండుగలు, సోమ, శని వారాలు వచ్చాయంటే ఈ సెంటర్ మొత్తం రద్దీగా ఉండటంతో రహదారిని దాటడమే రష్టంగా మారుతుంది. కూడలిని విస్తరణ చేస్తే తప్ప మరో మార్గం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండల కేంద్రంలోని పరిస్థితి, ఇల్లెందు- కొత్తగూడెం ప్రధాన రహదారిలోని కోయగూడెం ఉపరితలగనికి వెళ్లే మార్గం బోడు రోడ్డు సెంటర్ పరిస్థితి, గతంలో సింగిల్ రోడ్డుగా ఉన్న సమయంలో సింగరేణి సేఫ్ నిధులతో టేకులపల్లిలోని బోడు రోడ్డులో ఒక కిలోమీటర్ వరకు రెండు వైపులా సైడ్ డ్రైన్ నిర్మించారు. ఆ సమయంలో సింగరేణి, రోడ్లు భవనాల శాఖ అధికారులు మున్ముందు రవాణాకు ఇబ్బందిగా ఉండకుండా ఉండేందుకు రెండు వైపులా ఏబై అడుగుల మేర తీసి సైడ్ డ్రైన్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తే, నివాస గృహాలకు ఇబ్బంది ఏర్పడుతుందని అప్పటి ప్రజాప్రతినిధుల వత్తిడితో అధికారులు రెండు వైపులా ముప్పై అడుగుల మేర సైడ్ డ్రైన్ నిర్మించారు. ఆ తర్వాత కాలానుగుణంగా రహదారి రద్దీ పెరిగింది. ఇంతలో మళ్ళీ బోడు రోడ్డు సెంటర్ నుంచి దాస్ తండా వరకు ఇరుకు రహదారిలోనే డివైడర్ పూర్తయిన ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పుడు మరింత వాహన రాకపోకలకు ఇబ్బంది ఏర్పడటం మొదలైంది. రహదారి మధ్యలో ఐదు అడుగుల మేర డివైడర్ నిర్మించడంతో ద్విచక్ర వాహనాలే కాకుండా ఇతర వాహనాలు పార్కింగ్ చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ముఖ్యంగా బోడు రోడ్డు సెంటర్లో వాహానాలు ఇల్లెందు వైపు, కొత్తగూడెం వైపు తిరిగి వెళ్లాలంటే ప్రమాదం పొంచి ఉంది. దీనితోపాటు ప్రధాన రహదారిపై వ్యాపారస్తులు నూడిల్స్ పాయింట్, చిరు వ్యాపారస్తులు రోడ్డు మీదికి ప్రచార బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఏమైనా కొనుగోలు చేసేందుకు దుకాణాల్లోకి వెళ్లి వచ్చేలోపు రోడ్డుపై వాహనం ను పోలీసులు ఫోటోలు తీస్తుండటంతో వాహనదారులు లబోదిబోమంటున్నారు. రహదారిని ఆక్రమించిన వారిపై చర్యలు లేకుండా పార్కింగ్ స్థలం చూపించకుండా ఫోటోలు తీస్తుండటంతో ప్రజలు ఒకింత ఇబ్బంది పడుతున్నారు. ఇదే ప్రాంతంలో ఆర్టీసీ బస్సులతో పాటు, ఆటోలు కూడా నిలవడంతో ప్రయాణ ప్రాంగణం లేక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు మూత్రశాలలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం బోడు రోడ్డు సెంటర్ ను విస్తరించి బస్ సెలర్తో పాటు, మూత్రశాలలు నిర్మించడం, వాహానాలకు పార్కింగ్ స్థలం నిర్ణయిస్తే ఇబ్బందులు తొలగుతాయని మండల ప్రజలు కోరుతున్నారు.



# పాలకవర్గం కుమ్ములాటలో పట్టణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవటం లేదు

**–షేక్ యాకుబ్ షావలి.**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –ఇల్లందు అభివృద్ధి పైగాని సమస్యలపై గాని పాలకవర్గం కుమ్ములాటతో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోక పాలకవర్గాన్ని గెలిపించిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అన్నారు. మున్సిపల్ కార్మికుల జీతాలు ఇతర సమస్యలు పెండింగ్లో ఉండటం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇల్లందు పట్టణంలోని 24 వార్డులలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు.శానిటేషన్ వీధిలైట్లు అభివృద్ధికి సంబంధించి పనులు జరగకపోవడం వలన ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇల్లందు పట్టణంలోని కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్ము వెచ్చించి షాపుల నిర్మాణం చేసి వాటిని కౌన్సిల్లో తీర్మానం చేసి అద్దె నిర్ణయించి కిరాయికి ఇవ్వకపోవడం వలన మున్సిపాలిటీకి ఆదాయ




వనరులు ఉన్న ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ కుమ్ములాట వలన అధికారులతో పాటు పట్టణంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే కౌన్సిలర్లు వారాల కొద్దీ ప్రజలకు కనపడటం లేదన్నారు. వీరి ఆర్థిక కుమ్ములాటతోవారాలకొద్ది గోవాలో చుట్టు తిరుగుతూ ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేస్ బోస్ పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరు కావాలి



**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్న్యూస్) – సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.

# సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 4)వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం మేడారం లో సమ్మక్కసారమ్మల తల్లులకు దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు.కారేపల్లి మండల నాయకులతో కలిసి మేడారం వెళ్ళిన ఎమ్మెల్యే అమ్మవారికి బంగారం సమర్పించారు.నియోజవర్గ ప్రజలను చల్లగా దీవించాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలకు అనుగుణంగా పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ 6 గ్యారంటీలతో పాటు అదనంగా అనేక సంక్షమపధకాలు అమలు చేయనుందని తెలిపారు. మేడారం వెళ్ళిన వారిలో కారేపల్లి సోసైటీ



చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ కార్యదర్శి పగడాల మంజుల,నాయకులు బానోత్ రాంమ్మూర్తి,స్వర్ణ నరేందర్,దారావత్ భద్రునాయక్,గడ్డం వెంకటేశ్వర్లు,మేదరి రాజా,గుండ్ల జగన్నాధం,వాంకుడోత్ రవి, బానోత్ బాలు,దేశ్యా తదితరులు పాల్గన్నారు.

# శుభకార్యాలలో పాల్గొన్న బీ ఆర్ యస్ నాయకులు సోయం వీరభద్రం...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆదివారం జరిగిన శుభకార్యాలలో బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు సోయం వీరభద్రం పాల్గొని వేడుక జరుపుకుంటున్న చిన్నారిని ఆశీర్వదించారు. మండలంలోని లింగాలపల్లి గ్రామంలో మరియు నాగుపల్లి గ్రామంలో జరిగిన అన్నప్రాసన, ఓణీల వేడుకలలో పాల్గొన్న సోయం వీరభద్రం వేడుక జరుపుకుంటున్న చిన్నారులకు పట్టు వస్త్రాలను బహూకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# నేడు సీపీ వైఖరికి,అక్రమ అరెస్టులకు నిరసనగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన

**విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు.**

**సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా లీడర్లు ఆవుల అశోక్,సీవై పుల్లయ్య,జి.అశోక్,**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** తిమ్మిడి హన్మంతరావు,ఎన్. శ్రీను,లక్ష్మణ్ లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. ఖమ్మం సిటీలోని రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారావు మాట్లాడారు.సీపీ సునీల్ దత్ ప్రజానేతల పట్ల కక్ష్యపురిత ధోరణిని ఆయన ఖండించారు.సీపీ ఉద్యమకారులను రౌడీ షీటర్లనడాన్ని తీవ్రంగా ఖండించారు.సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మహాసభల సందర్భంగా గోడరాతల సందర్భంగా జరిగిన చిన్న ఘర్షణను ఆసరా చేసుకుని లీడర్లపై సీపీ నేరప్రవృత్తి గలవారని




ప్రకటించడం హేయమైన చర్య అన్నారు.సీపీ సునీల్ దత్ సంఘ్ పరివార్ బ్యాగ్ గ్రౌండ్ తో ఉండి,కమ్యూనిస్టు విప్లవకారులపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నాడని రంగారావు ఆరోపించారు.గతంలో భద్రాద్రి కొత్తగూడెంలో ఎస్పీ గా సునీల్ దత్ పనిచేసిన సమయంలో పార్టీ నాయకుడు లింగన్నతో పాటుగా మరికొంతమందిని ఎంకౌంటర్ చేసి చంపారని,అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.పోలీసులు గంజాయి,భూ దందా చేసే వారికి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు.సీపీ వైఖరిపై జిల్లా మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు,బందేల వెంకయ్య,అర్జున్ రావు,రఘానీస్,మంగతాయి,కె.శ్రీనివాన్ పాల్గొన్నారు.

# జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ మణుగూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు,సూర్య (మేజర్న్యూస్) – తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ మణుగూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నిక మణుగూరులో జరిగింది. గోవిందు– ప్రెసిడెంట్ ఎఫ్ఎస్ఓ, ఎర్రయ్య–వైస్ ప్రెసిడెంట్ ఎఫ్బిఓ, శ్యామ్, జనరల్ సెక్రటరీ ఎఫ్బిఓ , అరుణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డీఆర్ఓ, బాబూరావు, జాయింట్ సెక్రటరీ ఎఫ్బిఓ, బీబీసీ నాయక్– ట్రెజరర్ ఎఫ్బిఓ ఎన్నికయ్యారు.



## టిఎస్ నుండి యూటీఎఫ్ మహాసభకు తరలివెళ్ళిన టీచర్లు




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 4)మండలం నుండి ఉపాధ్యాయులు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలకు ఆదివారం తరలివెళ్ళారు. ఖమ్మంలో జరిగిన సభలకు టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావ రవిలు హాజరు కాగా ఉపాధ్యాయుల సమస్యలపై మహాసభలో పాల్గన్న ప్రతినిధి వర్గం చర్చించినట్లు మండల అధ్యక్షప్రధానకార్యదర్శులు కేవీ కృష్ణారావు,బానోత్ మంగీలాల్ లు తెలిపారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు,బదిలీలు వెంటన చేపట్టాలని విద్యారంగం బలోపేతం కోసం విద్యా కమీషన్ ఏర్పాటు చేయాలని,మెగా డీఎస్సీ నిర్వహించి ఖాళీలను పూరించాలని,పెండిరగ్ సమస్యల పరిష్కారించాలని వంటి వాటిపై కార్యాచరణ చేసినట్లు తెలిపారు. జిల్లా మహాసభలకు తరలివెళ్ళిన వారిలో యూటీఎఫ్ నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు కేవీ కఅష్ణారావు,బానోత్ మంగీలాల్,ఉపాధ్యక్షులు ఆర్.నాగలక్ష్మి, బానోత్ సూర్య,కోశాధికారి ఎం.నాగేశ్వర రావు ఆడిటర్ రాంబాబు కార్యదర్శులు రామకఅష్ణ,శిరీష,రామారావు, శివకొటి, సరిత,సేవాజి,రామోజీ,వెంకటేశ్వర రావు, రమేష్,రాజన్,శ్రీలత,సంతులాల్, శ్రీరామ్,శేషయ్య,పీ.నాగేశ్వరరావు, భీమా,ఉమాదేవి,బుచ్చయ్య, తడితరులు పాల్గొన్నారు

## నిరుపేదకు అండగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:-** 76 యేండ్ల స్వతంత్ర భారతంలో మూడు పూటలా కడుపునిండా తినటానికి తిండి,ఉండటానికి సొంత నివాస గృహము, కట్టుకోవడానికి సరైన వస్త్రము కూడా లేకపోయినా జీవనం సాగిస్తున్న కుటుంబాలుఎన్నో.. ఇంచుమించు ఆ కోవకు చెందినదే జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలోని గుట్టల బజారుకు చెందిన శశికళ జీవితం. భర్త చనిపోయి,యుక్త వయసులో ఉన్న కూతురు అనారోగ్యంతో జీవనం కొనసాగిస్తూ,నివాసం ఉండటానికి సొంత గృహం లేకపోయినా కడు పేదరికంలో బ్రతుకు పోరును కొనసాగిస్తున్న శశికళ కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు గుర్తించి తన కాళ్ళ మీద తను నిలబడటం కోసం క్లబ్ సభ్యుల 8000 రూపాయల ఆర్థిక సహకారంతో కుట్టు మిషన్ అందించి తమ వంతుగా అండగా నిలిచారు. దీంతో చుట్టుపక్కల వారు లైన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమములో లైయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు టి.క్రిష్ణారెడ్డి,కార్యదర్శి వేముల హనుమంతరావు,జోన్ చైర్మన్ డా"పూర్ణచందర్ రావు,క్లబ్ సభ్యులు అత్తలూరి గోవర్ధన్, మేకా దుర్గా నాగేశ్వరరావు,విశ్వేశ్వరరావు,అబ్దుల్ అలీమ్,నాగుబండి క్రిష్ణ మూర్తి,గెల్లా శ్రీరామ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ యూత్ లీడర్ ఆల్ సాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఈ రోజు ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయులు ఉమ్మడి ఖమ్మం జిల్లా యువకెరటం తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులూ ఆల్ సాద్ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషట్లకు ఫ్రూట్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ సాద్ మాట్లాడుతూ యుగేందర్ అన్నా ఇలాంటి పుట్టినరోజు లు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కారిక్రమం లో యువజన కాంగ్రెస్ నాయకులూ తదితరులు పాల్గున్నారు.

## పద్మ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం







**ఖమ్మం (సూర్య బ్యూరో):** మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సినీ యాక్టర్ మెగాస్టార్ చిరంజీవితో పాటు మరో ఆరుగురు పద్మ అవార్డ్ గ్రహీతలను శిల్పకళా వేదికలోతెలంగాణ ప్రభుత్వం సత్కరించారు. ఈవేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ బాబు అవార్డు గ్రహీతలకు మంత్రి పొంగులేటి, మువ్వా విజయ బాబు అభినందనలు తెలిపారు




## రారండోయ్ వేడుక చూద్దాం..!





**-పొంగులేటి ఇంట మరో వివాహ వేడుక**
**-ఈనెల 18న ప్రసాద్ రెడ్డి తనయుని రిసెప్షన్ మహోత్సవం**
**-కల్లూరు నారాయణపురంలో భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు ముమ్మరం**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట మరో వివాహ వేడుకకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహం ఈనెల 14న దుబాయ్ లో జరగనుంది. వివాహానంతరం రిసెప్షన్ వేడుకను ఈనెల 18న కల్లూరు నారాయణపురంలో నిర్వహించేందుకు భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ఎస్ఆర్ హెరీమ్స్ అధినేత శ్రీనివాస రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో ప్రజానీకం తరలొచ్చే అవకాశం ఉన్నందుకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించాలని పొంగులేటి ప్రసాద్ రెడ్డి కోరారు.

## నేడు సీపీ వైఖరికి,అక్రమ అరెస్టులకు నిరసనగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన




విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా లీడర్లు ఆవుల అశోక్,సీపై పుల్లయ్య,జి.అశోక్, తిమ్మిడి హన్మంతరావు,ఎన్. శ్రీను,లక్ష్మణ్ లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. ఖమ్మం సిటీలోని రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారావు మాట్లాడారు. సీపీ సునీల్ దత్ ప్రజానేతల పట్ల కక్ష్యపురిత ధోరణిని ఆయన ఖండించారు. సీపీ ఉద్యమకారులను రౌడీ షీటర్లనడాన్ని తీవ్రంగా ఖండించారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మహాసభల సందర్భంగా గోడరాతల సందర్భంగా జరిగిన చిన్న ఘర్షణను ఆసరా చేసుకుని లీడర్లపై సీపీ నేరప్రవృత్తి గలవారని ప్రకటించడం హేయమైన చర్య అన్నారు. సీపీ సునీల్ దత్ సంఘ్ పరివార్ బ్యాగ్ గ్రౌండ్ తో ఉండి,కమ్యూనిస్టు విప్లవకారులపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నాడని రంగారావు ఆరోపించారు. గతంలో భద్రాద్రి కొత్తగూడెంలో ఎస్పీ గా సునీల్ దత్ పనిచేసిన సమయంలో పార్టీ నాయకుడు లింగన్నతో పాటుగా మరికొంతమందిని ఎంకౌంటర్ చేసి చంపారని,అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. పోలీసులు గంజాయి,భూ దందా చేసే వారికి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. సీపీ వైఖరిపై జిల్లా మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు,బందేల వెంకయ్య,అర్జున్ రావు,ఝాన్సీ,మంగతాయి,కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తిరుపతిలో రేవంత్ రెడ్డి మొక్కు తీర్చుకున్న రమేష్

### మోకాళ్ల పై మెట్లు ఎక్కి చాటుకున్న అభిమానం...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ఆయన అభిమాని సోమవారం తిరుపతిలో మొక్కులు తీర్చుకున్నాడు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం మంగళ్ తండా శివారు భికారి తండాకు చెందిన ఎర్ర నాగుల రమేష్ నాయక్ 2022 సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తిరుపతి వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ మొక్కుకున్నాడు.తన కోరిక నెరవేరడంతో చేతిలో రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ మోకాళ్ల పై తిరుపతి మెట్లను ఎక్కి మొక్కు తీర్చుకున్నాడు.తనకు కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి అంటే అభిమానం అని రాహుల్ గాంధీని ప్రధానిగా చుడాలన్నదే తన ఆశయమని తెలిపారు.ఇటీవల తన చాతి పై రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి చిత్రపటాలను పచ్చ బొట్టు వేయించుకున్న విషయం తెలిసిందే.

# సాగు నీటి కోసం రైతుల ఆందోళన

### అధికారులకు,రైతులకు మధ్య వాగ్వాదం

### ఎట్టకేలకు పాలేరు పాత కాలువకు నీరు విడుదల చేసిన రైతులు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ పాత కాలువ క్రింద సాగు చేస్తున్న వరి,చెరకు పంటలు సాగు నీరు అందక ఎండిపోతున్నా అధికారులు స్పందించక పోవడంతో రైతులు ఆగ్రహించి సోమవారం ఖమ్మం సూర్యాపేట ప్రధాన రహదారి పై బైఠాయించి రైతులు రాస్తారోకో నిర్వహించారు.అనంతరం రైతులే స్వయంగా రిజర్వాయర్ గేట్లను ఎత్తివేసి పాత కాలువకు నీటిని విడుదల చేశారు.రబీలో సాగు చేస్తున్న పంటలు సాగునీరు అందక ఎండిపోతున్న తరుణంలో ఇటీవల రైతులు మంత్రి పొంగులేటిని మూడు తడులు సాగునీటిని విడుదల చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించిన జలాశయం లో నీరు లేక అధికారులు నీటిని విడుదల చేయలేదు.సాగర్ నుండి నీరు వస్తున్న తరుణంలో ఎండుతున్న పంటలను కాపాడుటకు రైతులే పాత కాలువ గేట్లను ఎత్తివేయగా అధికారులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో రైతులకు,అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది.త్రాగు నీరుకి ఇబ్బంది కలుగుతుందని అధికారులు నీటి విడుదలను అడ్డుకోగా సాగు కోసమే నీటిని విడుదల చేశామని మాజీ ఎంపిపి జూకూరి గోపాలరావు, రైతులు అధికారులకు వివరించారు.



# సర్పంచ్ లకు ఆత్మీయ వీడ్కోలు





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 4 రఘునాథపాలెం మండలం జి కే బంజర గ్రామ పంచాయతీలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు మండల పరిధిలోని జీకే బంజర గ్రామపంచాయతీలో పాలకమండలి గడువు ముగియడంతో రఘునాథపాలెం మండల ఎంపీపీ భూక్య గౌరీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు జీకే బంజర గ్రామగ్రామపంచాయతీ సర్పంచ్ పిన్ని సరిత, ఉపసర్పంచ్ బానోతు శ్రీను లను ఘనంగా సన్మానించారు. వారి యొక్క వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు . సర్పంచ్ పిన్ని సరిత, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జీకే బంజర గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ముందుగా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు గ్రామం అభివృద్ధి చెందిందంటే అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎంతో సహాయ సహకారాలతో అభివృద్ధికి పాలకమండలి సభ్యులు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపినారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులను సగౌవరంగా సన్మానించి వారికి వీడ్కోలు పలికినారు ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య లాలియ , పిన్ని భద్రయ్య ,ఇనపాల మల్లయ్య ,బోడ హటియా ,బోడ లాల్ సింగ్, భూక్య శ్రీను, బానోత్ బావసింగ్, మాలోత్ డేవిడ్ రాజ్, భూక్య వంశీ, మాలోత్ కృష్ణ, బోడ రాములు, బానోత్ సత్యం, మాలోత్ నారాయణ, భూక్య పరమయ్య, భూక్య రమేష్, బోడ రాంబాబు, కొంగర శ్రీనివాసరావు, బోడా శ్రీను, బోడా సోమ్లా ,రామయ్య, పిన్ని సురేష్, మాలత్ వీరన్న, మాలోతు పాండ్యా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు





**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (4) :** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయ డాక్టర్ తుమ్మల యుగేందర్ జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది . అనంతరం వారు బారీ కేక్ కట్ చేసి స్వీట్స్ మిఠాయిలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (4) :** మండల పరిధి బత్తులపల్లి,కప్పల బంధం, పట్టణంలో గల శాంతినగర్ అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కొందరు , నందిగామ ప్రసాద్, మంచాల కృష్ణ , ఉబ్బన వెంకటరత్నం, బోల్లెపోగు పెద్ద రామకృష్ణ, తెల్లూరి నల్లయ్య , కంభంపాటి రమేశ్ తదితరులు సండ్ర అనుచరుల పైన కల్లూరు పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల క్రింద ఎస్సై షేక్ షాకీర్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

**వివరాలు ఇలా ఉన్నాయి :**దళిత ఉద్యమ నేత కొరకొప్పు.రామారావు మీద 30/ 6/2023 లో దాడి జరిగినప్పుడు అట్టి దాడి విషయం మీద పోలీస్ స్టేషన్లోలో పిటిషన్ ఇవ్వటానికి వచ్చినప్పుడు స్టేషన్ కు వచ్చిన విషయం తెలుసుకొని అప్పటి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అనుచరులుగా వ్యవహరించబడే మంచాల కృష్ణ (బత్తులపల్లి ) నందిగామ ప్రసాద్ (కప్పల బంధం) ఉబ్బన వెంకటరత్నం (అంబేద్కర్ ) బొల్లెపోగు పెద్ద రామకృష్ణ (బత్తులపల్లి) తెల్లూరి మల్లయ్య (కప్పల బంధం ) కమ్మ%శీ%పాటి రమేష్ (శాంతినగర్ ) తదితరులు సండ్ర మీద వాట్సాప్ మెసేజ్ పెట్టి మరల మా మీదనే కేసు పెట్టడానికి వచ్చావా అని పోలీసు స్టేషన్లోనే అసభ్యకర పదజాలాలతో మాట్లాడుతూ ,దాడి చేయడం జరిగిందని, ఇట్టి విషయం పై ఎస్సై 294 (బి )323 ,506 ఆర్ బై డబల్యు 34 ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# సోషల్ వేల్ఫేర్ గురుకుల సీవోఈ ప్రవేశపరీక్ష స్పందన..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 4)సాంఘీక సంక్షేమ గురుకులం సీవోఈ(కాలేజ్ అఫ్ ఎక్సలెన్స్) కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వ హించే ప్రవేశ పరీక్ష కు విద్యార్థుల నుండి స్పందన లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్కందాల లిల్లీ తెలిపారు. ఆదివారం కారేపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకులంలో జరిగిన ప్రవేశ పరీక్షకు వివిధ ప్రాంతాల నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సుమారు 400 మంది హాజరైనారు. ప్రవేశ పరీక్షను ఉదయం10 గంట నుండి మధ్యాహ్నం ఒంటి గంటవంరకు జరిగింది. ప్రవేశ పరీక్షను ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ పర్యవేక్షించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు.

